# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 268 (కాంప్లిమెంటరీ కాపీ) 15-6-2024 పేజీలు : 14

Digital Edition









## పవన్ కల్యాణ్‌కు అధిక ప్రాధాన్యం

### ఆరు శాఖలతో అగ్రతాంబులం

, అమరావతి

ఎపిలో అధికార టిడిపి కూటమి అధికారంలో వచ్చేందుకు విశేష కృషి చేసిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు తన మంత్రి వర్గంలో అధిక ప్రాధాన్యం ఇచ్చారు చంద్రబాబు .ఉప ముఖ్య మంత్రి హెూదాతో పాటు జనసేనానికి కీలకమైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధితోపాటు.. గ్రామీణ నీటి సరఫరా,

మిగతా 2



# ఆ జీవోనే రేవంత్‌కు ఆయుధమా..?

-రైతు భరోసాపై కాంగ్రెస్ పక్కా వ్యూహం
- ఫామ్‌హౌస్‌లు, రియల్ ఎస్టేట్ స్థలాలు, వెంచర్లు తదితరాలకు మినహాయించే యోచన
- ఆ రూపంలో రూ.3 వేల కోట్ల వరకూ ఖజానాపై భారం తగ్గింపు

హైదరాబాద్

గత బీఆర్ఎస్ సర్కారు ఇచ్చిన ఒక ప్రధానమైన ఉత్తర్వే%ో% నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయుధం కాబోతోందా..? దాని ఆధారంగానే సీఎం రేవంత్ ఓ కీలక నిర్ణయానికి వడివడిగా అడుగులు వేయబోతున్నారా..? అంటే అవుననే అంటున్నాయి ప్రభుత్వ వర్గాలు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో రైతు భరోసా అత్యంత ప్రధానమైంది. కేసీఆర్ సర్కారు 'రైతు బంధు' పేరిట అమలు చేసిన ఆ పథకం పేరును కాంగ్రెస్ ప్రభుత్వం 'రైతు భరోసా'గా మార్చిన సంగతి తెలిసిందే. ఆ పథకం కింద కేసీఆర్ హయాంలో ఎకరానికి రూ.5 వేల చొప్పున రెండు పంటలకు కలిపి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. అయితే తాము అధికారంలోకి వస్తే ఈ పెట్టుబడి సాయాన్ని రూ.7,500 (ఎకరాకు ఒక పంటకు)కు పెంచుతామంటూ రేవంత్ హామీనిచ్చారు. ఎన్నికల్లో ఈ హామీ కాంగ్రెస్‌కు పెద్ద ఎత్తున ఓట్లను రాల్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత వరసగా అసెంబ్లీ సమావేశాలు, ఆ తర్వాత లోక్‌సభ ఎన్నికల కోడ్, అనంతరం ఎమ్మెల్సీ ఎలక్షన్ల కారణంగా రైతు భరోసాపై ప్రభుత్వం దృష్టి సారించలేదు. కానీ ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాల్సి ఉంది కాబట్టి కీలకమైన ఆ పథకంపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇందుకు సంబంధించి గత కేసీఆర్ సర్కారు రూపొందించిన విధి విధానాలు, అమలు చేసిన పద్ధతి, విడుదల చేసిన ఉత్తర్వులపై ఉన్నతాధికారులు దృష్టి సారించారు.

బీఆర్ఎస్ రెండోసారి ముందస్తు ఎన్నికలకు వెళ్లటానికి కొద్ది నెలల ముందు రైతు బంధును ప్రవేశపెట్టింది. తొలుత ఎకరానికి ఒక పంటకు రూ.4 వేల మేర పెట్టుబడి సాయం చేస్తామని ప్రకటించింది. అందుకనుగుణంగా 04.04.2018న కీలకమైన ఉత్తర్వు(జీవోనెం.231)ను విడుదల చేసింది. 'సాగు చేసిన భూమికే పెట్టుబడి సాయం%ో%' అని ఆ జీవోలో స్పష్టంగా పేర్కొన్నారు. ఒకవేళ రైతు వానాకాలంతోపాటు యాసంగి పంట వేస్తే%ో% ఆయన ఎంతమేర సాగు చేస్తే, అన్ని ఎకరాలకు ఈ పథకం వర్తిస్తుందంటూ సదరు ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. కానీ ఆ జీవోను కేసీఆర్ సర్కారే ఉల్లంఘించదనే విమర్శలు వెల్లువెత్తాయి. పంట వేయని బీడు భూములు, రియల్ ఎస్టేట్ కోసం పక్కకు పెట్టిన స్థలాలు, వెంచర్లు వేసి ఖాళీగా వదిలేసిన వాటితోపాటు ఇతరత్రా పడావుపడ్డ భూములకు కూడా రైతు బంధు పైసలు పడ్డాయి. తద్వారా పెద్ద ఎత్తున ప్రజాధనం దుర్వినియోగమవుతోందంటూ ప్రతిపక్షాలు ఆక్షేపించాయి. అయినా బీఆర్ఎస్ ప్రభుత్వం వాటిని పట్టించుకోలేదు. ఇదే ఇప్పుడు రేవంత్ సర్కారుకు ఆయుధంగా మారబోతున్నది. కేసీఆర్ హయాంలో విడుదల చేసిన జీవోనెం.231ను పక్కాగా అమలు చేయటం ద్వారా అటు ఖజానాపై భారాన్ని తగ్గించటంతోపాటు ప్రధాన ప్రతిపక్షాన్ని కూడా రాజకీయంగా ఇరకాటంలో పడేయొచ్చని సీఎం రేవంత్ భావిస్తున్నట్టు సమాచారం. ఈ మేరకు కాంగ్రెస్ పక్కా వ్యూహాన్ని రచించనుందని తెలిసింది. మరోవైపు 'పంట వేయని భూములకు' రైతు బంధును నిలిపేస్తే సుమారు రూ.2 వేల కోట్ల నుంచి రూ.3 వేల కోట్ల వరకూ భారం తగ్గుతుందని ఆర్థిక శాఖ అంచనా వేసింది. ఈ మేరకు ఆ శాఖ ఉన్నతాధికారులు సీఎం రేవంత్‌కు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు త్వరలోనే నివేదిక సమర్పించనున్నారు.



## నాలో ఇంకా సత్తువ తగ్గలేదు..

- అన్ని రకాల పోరాటాలు చేసే శక్తి ఉంది..
- వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు

వివరాలు 2

## భారత్‌లో న్యాయబద్ధంగా ఎన్నికలు

విస్తృత సాంకేతికతతో అత్యంత పారదర్శకంగా నిర్వహణ
నా గెలుపు ప్రపంచ ప్రజాస్వామ్య విజయం
టెక్నాలజీలో గుత్తాధిపత్యం పోవాలి..
జి-7 సదస్సులో ప్రధాని మోదీ పిలుపు



వివరాలు 2 లో..

## డీఎస్సీ అభ్యర్థులకు గుడ్ న్యూస్..

డిగ్రీలో కనీస మార్కుల అర్హత శాతం తగ్గింపు

2





## తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ..

### శిలాతోరణం వరకు క్యూలైన్లో భక్తులు

తిరుమల

తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో మొత్తం కంపార్టుమెంట్లు నిండిపోయాయి. వేలాది మంది భక్తులు శిలాతోరణం వరకు క్యూలైన్లో దర్శనానికి నిలబడి ఉన్నారు. నిన్న స్వామివారిని 61,499 మంది భక్తులు దర్శించుకోగా 33,384 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు

మిగతా 2



2

## ఆరుగురిని బలిగొన్న 'ఓవర్‌టేక్'!

- కృష్ణా జిల్లా కృత్తివెన్నులో ఘోర ప్రమాదం - ట్రాక్టర్‌ను ఢీకొని ఆగిన మినీవ్యాన్ అదే సమయంలో మినీవ్యాన్‌ను ఢీకొన్న కంటైనర్ - మరో ఐదుగురికి తీవ్ర గాయాలు.. ఒకరి పరిస్థితి విషమం - మృతులు, క్షతగాత్రులు కోనసీమ, కాకినాడ జిల్లా కూలీలు మృతుల కుటుంబాలకు రూ.ఐదేసి లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన మంత్రి కొల్లు

## అమాత్యుల తొలి పలుకులు

# పన్నుల బాదుడు ఉండదు

మొదటిపేజీ తరువాయి

రావాలని తాము కోరుకొంటున్నామని పేర్కొన్నారు. సభలో ప్రతిపక్షం ఉండాలన్నదే తమ అభిప్రాయమని తెలిపారు.

### ఆడపిల్లల భద్రతకు ప్రాధాన్యం

**హెూంమంత్రి వంగలపూడి అనిత**

'ఆడపిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడేవారిని వదిలిపెట్టేది లేదు. తప్పుడు ఆలోచనలతో వారివైపు కన్నెత్తి చూసినా కఠినంగా వ్యవహరిస్తాం. గంజాయి, డ్రగ్స్ వాడినా, అమ్మినా ఊరుకొనేది లేదు' అని అని హెూంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. రాష్ట్రంలో మహిళలు భద్రంగా ఉండగలిగే పరిస్థితులు నెలకొనేలా చేస్తామని హామీ ఇచ్చారు. 'మంచి శాంతి భద్రతలు టీడీపీ బ్రాండ్. దానిని నిరూపిస్తాం. ఆచరణలో చూపిస్తాం. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్డీయే కూటమి మార్క్ ఉండేలా పనిచేస్తాం. మచ్చలేని పాలనను అందించడానికి కృషి చేస్తాం' అని ఆమె పేర్కొన్నారు. 'ఏం తప్పు చేశామని మాపై పరమ నీచంగా సామాజిక మాధ్యమాల్లో కామెంట్లు చేశారు? ఒక రాజకీయ పార్టీలో ఉండి ప్రజల సమస్యలపై పనిచేస్తే వేధిస్తారా? విశాఖలో డాక్టర్ సుధాకర్‌ను నడిరోడ్డు మీద కొట్టి పిచ్చివాడిగా ముద్ర వేసి చనిపోయేలా చేశారు. ఆయనకు మద్దతుగా పోరాడినందుకు భయంకరమైన ట్రోల్స్. వాటిలో పచ్చిబూతులు. యూట్యూబ్‌లో వచ్చే నా వార్తల కింద కామెంట్లు చదవొద్దని నా పిల్లలను కూర్చోబెట్టి చెప్పాల్సి వచ్చేది. ఒక తల్లిగా నాకు ఇదేం పరిస్థితి? అరవై ఏళ్లు పైబడిన రంగనాయకమ్మను తెచ్చి సీఐడీ ఆఫీసులో కూర్చోబెట్టి వేధించారు. చంద్రబాబు సతీమణి భువనేశ్వరిని అసెంబ్లీలో నిండు సభలో అమానుషంగా దూషించారు. చంద్రబాబుపై కేసేమిటో తెలియకుండానే అరెస్టు చేసి 53 రోజులు జైల్లో పెట్టారు. ఆయనకు కనీసం వెస్టన్ టాయిలెట్, వెళ్తే ఎన్నోసార్లు రోడ్డు మీద ఆపారు. కనీసం ఎవరో ఒక ఐపీఎస్ అధికారికి వినతిపత్రం ఇస్తామంటే కార్యాలయం లోపలికి తీసుకువెళ్లి ఒక హెడ్ కానిస్టేబుల్‌ను చూపించి అతనికి ఇమ్మని చెప్పారు. కోపంతో ఆ వినతిపత్రం చించేసి వచ్చేశాం. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మీరే ప్రొటోకాల్ ఇచ్చి మమ్మల్ని లోపలికి తీసుకువెళ్తారని ఆ రోజే చెప్పాను. ఇప్పుడు హెూంమంత్రిగా వాళ్లే నన్ను తీసుకువెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది' అని ఆమె అన్నారు. తమకు కక్ష సాధించే ఉద్దేశం లేదని... అయితే తప్పు చేసినవారిని వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. 'ప్రజలకు మంచిచేసే విషయంలో పోలీస్ వ్యవస్థ సానుకూల ధోరణితో వ్యవహరిస్తే ఇబ్బంది లేదు. ఇంకా మాలో ఆ రక్తమే ఉందంటూ పాత పద్ధతిలో ఉంటే మేం మా రక్తాన్ని మేం తెచ్చుకొంటాం. తప్పు చేసినవారి పట్ల కఠినంగా ఉండాలన్నది చంద్రబాబు సిద్ధాంతం. అందులో మేం రాజీ పడం. శాంతి భద్రతలు బాగుంటే పరిశ్రమలు, పెట్టుబడులు వస్తాయి. గత ప్రభుత్వంలో ఉన్నవి పోయాయి. ఆ పరిస్థితులు పునరావృతం కానివ్వం' అని హెూంమంత్రి పేర్కొన్నారు.

### సమ్మిళిత అభివృద్ధి సాధిస్తాం

**ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**

ఎన్డీయే నాయకత్వం, ఉమ్మడి కృషితో సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి, సమ్మిళిత అభివృద్ధిని సాధిస్తామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా తనను అభినందించిన సీఎం చంద్రబాబుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు, ఇతర మంత్రివర్గ సహచరులతో కలసి పనిచేయడం గౌరవంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం మనమందరం ముందుకు నడుద్దామని పవన్ సంఘీభావం ప్రకటించారు.

**మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ**

రాబోయే మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని, మాస్టర్ ప్లాన్‌లో ఉన్న నిర్మాణాలన్నీ త్వరితగతిన పూర్తిచేసి ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తామని మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. పట్టణాల్లో ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించాలన్న లక్ష్యంతో టీడీపీ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. ప్రతి పట్టణ పౌరుడికి సురక్షితమైన తాగునీటి కోసం ఇంటింటికీ కొళాయి ఏర్పాటు చేస్తామని తెలిపారు. పట్టణ పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యమిస్తామని, డ్రైన్లు, డ్రైనేజీ నిర్మాణాలు, ఘన, ద్రవవ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వివరించారు. పెంపొందించేందుకు టీడీపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

### మిగులు నుంచి కొనే స్థాయికి తెచ్చారు

**ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

రాష్ట్రంలో 2014- 19 మధ్యకాలంలో మిగులు విద్యుత్తు స్థాయి నుంచి ప్రస్తుతం డిమాండ్‌ను తట్టుకోవాలంటే బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేయాల్సిన స్థాయికి తీసుకొచ్చారని గత వైసీపీ ప్రభుత్వాన్ని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆక్షేపించారు. ఈ దుస్థితికి కారణాలపై లోతైన అధ్యయనం చేస్తామని చెప్పారు. ఆదాయం పెరగాలంటే చార్జీలను పెంచడం ఒక్కటే మార్గంగా వైసీపీ సర్కారు ఎంచుకుందని అన్నారు. ఇంధనశాఖ స్థితిగతులపై సమగ్ర అధ్యయనం చేయాల్సి ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. త్వరలోనే శాఖాపరమైన సమీక్షను చేపడతానని, ఆ తర్వాతే పూర్తి వివరాలను అందజేస్తానని తెలిపారు.

---

# పవన్ కల్యాణ్‌కు అధిక ప్రాధాన్యం

మొదటిపేజీ తరువాయి

పర్యావరణం, అడవులు, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను పవన్‌కు కేటాయించారు చంద్రబాబు. పవన్ కు ఆరు శాఖలను అప్పగించి తన అభిమానాన్ని చాటుకున్నారు టిడిపి అధినేత..అలాగే జనసేన మంత్రులకు సైతం చంద్రబాబు ప్రాధాన్యత శాఖలనే ఇచ్చారు%ెా% సామర్లకోట నుంచి గెలుపొందిన కందుల దుర్గేష్ కే సినిమాటోగ్రఫితో పాటు పర్యాటక శాఖను ఇవ్వగా, తెనాలి నుంచి విజయం సాధించిన నాదేండ్ల మనోహర్ కు ఆహార , పౌర సరఫరాతో పాటు వినియోగదారుల వ్యవహారాల శాఖను కేటాయించారు..

### పవన్‌కు, మంత్రులకు చందబాబు విషెస్

ఏపీ మంత్రులకు నేడు శాఖలు కేటాయించారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించారు. ప్రజలకు సుపరిపాలన అందించడమే ధ్యేయంగా నూతన మంత్రుల పనితీరు ఉండాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. ప్రజా పాలనలో కొత్త అధ్యాయం మొదలవుతోందని పేర్కొన్నారు."ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా నియమితులైన పవన్ కల్యాణ్ కు శుభాకాంక్షలు. ఏపీ క్యాబినెట్ లోని మంత్రులు అందరికీ శాఖలు కేటాయించడం జరిగింది. వారందరికీ కూడా శుభాకాంక్షలు తెలుపుతున్నాను. మేం అందరం కలిసి రాష్ట్ర ప్రజలకు సేవ చేస్తామని, ప్రజా పాలనా శకానికి నాంది పలుకుతామని ప్రతిజ్ఞ చేశాం. మంత్రులుగా పోర్ట్ ఫోలియోలు అందుకున్న మీరు మన ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి కృషి చేస్తారని గట్టిగా నమ్ముతున్నాను. ఈ పవిత్రమైన బాధ్యతలతో కూడిన ప్రస్థానాన్ని ప్రారంభిస్తున్న మీకందరికీ బెస్ట్ విషెస్ తెలియజేస్తున్నాను" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

# నాలో ఇంకా సత్తువ తగ్గలేదు..

**అమరావతి**

గత ఎన్నికలతో పోలిస్తే కేవలం 10 శాతం ఓట్లు మాత్రమే తగ్గాయని వైసీపీ అధినేత వైఎస్ జగన్ తెలిపారు. రానున్న రోజుల్లో ఈ పది శాతం మంది కూడా వైసీపీ పాలనకు, చంద్రబాబు పాలనకు తేడాను గమనిస్తారని పేర్కొన్నారు. అప్పుడు ప్రజలే మళ్లీ తమను అధికారంలోకి తీసుకొస్తారని ధీమా వ్యక్తం చేశారు. అప్పటిదాకా ఎట్టిపరిస్థితుల్లోనూ మనలో ధైర్యం సన్నగిల్లకూడదని వైసీపీ నాయకులకు సూచించారు.

### ఎందుకు ఓడిపోయామో ఆ దేవుడికే తెలియాలి

గడిచిన ఐదేళ్లలో ఎప్పుడూ చేయని విధంగా మంచి పరిపాలన అందించామని.. మేనిఫెస్టోలో 99 శాతం హామీలు అమలు చేశామని వైసీపీ అధినేత వైఎస్ జగన్ తెలిపారు. ఎన్నో గణనీయ మార్పులు తీసుకొచ్చినప్పటికీ ఎన్నికల ఫలితాలు ఇలా వచ్చాయంటే ఆశ్చర్యమేస్తోందని అన్నారు. శకుని పాచికల మాదిరిగా ఈ ఎన్నికల ఫలితాలు వచ్చాయని అనిపిస్తోందని అన్నారు. ఏం జరిగిందో ఆ దేవుడికే తెలియాలని అభిప్రాయపడ్డారు.

### ఆ చట్టాన్ని భూతంలా చూపించి జనాల్ని భయపెట్టారు

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను కేంద్రంలో ఉన్న బీజేపీ తీసుకొచ్చిందని.. దీనికి అనుగుణంగా రాష్ట్రంలో కూడా ఈ చట్టం తీసుకొస్తే అసెంబ్లీ సాక్షిగా టీడీపీ మద్దతు తెలిపిందని వైఎస్ జగన్ గుర్తు చేశారు. కానీ సరిగ్గా ఎన్నికల సమయంలో ఈ చట్టాన్ని ఒక భూతంలా చూపించి టీడీపీ, కూటమి పార్టీలు విష ప్రచారం చేశాయని అసహనం వ్యక్తం చేశారు. టీడీపీ వాళ్లు మద్దతు పలికిన ఈ చట్టాన్ని ఇప్పుడు వాళ్లే తీసేస్తామని అంటున్నారని.. వారు చేస్తున్న రాజకీయాలు ఎలా ఉంటాయో దీన్నిబట్టే తెలుస్తోందని అన్నారు.

### ప్రజలే మనల్ని అధికారంలోకి తీసుకొస్తారు

ఈ ఎన్నికల్లో వైసీపీకి 40 శాతం ఓట్లు వచ్చాయని.. గడిచిన ఎన్నికలతో పోలిస్తే 10 శాతం ఓట్లు తగ్గాయని జగన్ అన్నారు. రానున్న రోజుల్లో ఈ 10 శాతం ప్రజలు వైసీపీ పాలనకు, చంద్రబాబు పాలనకు తేడాను గుర్తిస్తారనే విశ్వాసం ఉందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఇంట్లో కూడా వైసీపీ ప్రభుత్వం చేసిన మంచి ఉందని.. ఎట్టి పరిస్థితుల్లోనూ మనలో ధైర్యం సన్నగిల్లకూడదని.. పోరాట పటిమ తగ్గకూడదని కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. తన వయసు చిన్నదేనని.. సత్తువ ఇంకా దగ్గలేదని జగన్ అన్నారు. దేవుడి దయ వల్ల అన్ని రకాల పోరాటాలు చేసే శక్తి కూడా ఉందని తెలిపారు. ప్రజలు మళ్లీ అధికారంలోకి తీసుకొస్తారనే నమ్మకం, విశ్వాసం ఉన్నాయని ధీమా వ్యక్తం చేశారు.

---

# ఆరుగురిని బలిగొన్న 'ఓవర్‌టేక్'!

**జూన్ 14:** కృష్ణా జిల్లా కృత్తివెన్ను మండలం సీతనపల్లి వద్ద జాతీయ రహదారి-216పై శుక్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మినీ వ్యాన్‌ను కంటైనర్ లారీ ఢీకొట్టడంతో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఐదుగురు తీవ్ర గాయాలతో ఆస్పత్రి పాలయ్యారు. వీరిలో ఒకరు ప్రాణాపాయస్థితిలో ఉన్నారు. పోలీసుల కథనం ప్రకారం.. అంబేద్కర్ కోనసీమ జిల్లా తాళ్లరేవు ప్రాంతం నుంచి డ్రైవర్‌తో సహా పది మంది కూలీలు బంటుమిల్లి మండలం తుమ్మిడిలో చేపల ప్యాకింగ్ పట్టుబడి చేసేందుకు మినీ వ్యాన్‌లో శుక్రవారం రాత్రి 1.30 గంటలకు బయలుదేరారు. వీరు ప్రయాణిస్తున్న వాహనం ఉదయం 4-5 గంటల మధ్య శీతనపల్లి వద్ద ట్రాక్టర్‌ను ఓవర్‌టేక్ చేయబోయింది. ఆ ప్రయత్నంలో ట్రాక్టర్ వెనుక వైపు ఢీకొట్టి.. అదే వేగంతో ముందుకెళ్లి రోడ్డు మధ్యలో ఆగిపోయింది. సరిగ్గా ఆ సమయంలో ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీ.. రెప్పపాటులో మినీవ్యాన్‌ను బలంగా ఢీకొట్టింది. లారీ, వ్యాన్ ముందుభాగాలు నుజ్జునుజ్జయ్యాయి. ఈ ప్రమాదంలో కోనసీమ జిల్లా ఉప్పలగుంట గ్రామానికి చెందిన పెదసింగు కనకరాజు (34), కాట్రేనికోన మండలం గద్దనపల్లికి చెందిన చింత లోవరాజు (32), మాగాపు నాగరాజు(26), కరప మండలానికి చెందిన వ్యాన్ డ్రైవర్ గాంధీ ధర్మవరప్రసాద్ (27), తమిళనాడు వేల్పూరుకు చెందిన లారీ డ్రైవర్ అయ్యప్పన్ జయరామన్(42) అక్కడికక్కడే మృతి చెందారు. ఉప్పలగుంట గ్రామానికి చెందిన రేవు భూషణం (26)ను ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. ప్రమాదంలో కాకినాడ సమీప గొర్రిపూడికి చెందిన మేడిశెట్టి మహేషకుమార్, గద్దనపల్లికి చెందిన చింతా దుర్గప్రసాద్, ఉప్పలగుంటకు చెందిన రేవు జ్ఞానేశ్వరరావు, ఎస్.యానాంకు చెందిన మల్లాడి శ్రీకాంత్, సంగాని నాగేంద్రబాబు గాయాలపాలై మచిలీపట్నం సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో నాగేంద్రబాబు పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను మంత్రి కొల్లు రవీంద్ర, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, కృష్ణా కలెక్టర్ డీకే బాలాజీ పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర ప్రకటించారు.

నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో రక్తమోడిన రహదారులు

వేర్వేరు ప్రమాదాల్లో ఆరుగురి మృతి

సంగం, కోవూరు, చిత్తూరు రూరల్, జూన్ 14: నెల్లూరు, చిత్తూరుజిల్లాల్లో శుక్రవారం వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో మొత్తం ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. ఏలూరు జిల్లా కైకలూరుకు చెందిన జయమంగళం నాగరాజు నెల్లూరు జిల్లా సంగం మండలం శంకరవీరరాఘవపురంలో చేపల చెరువులను లీజుకు తీసుకుని జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో కైకలూరుకు వెళ్లి గర్భిణి అయిన తన కుమార్తె అనసూయను, మరో కుమార్తె ప్రశాంతి, మనుమరాలిని వెంటబెట్టుకుని శంకరవీరరాఘవపురం బయలుదేరారు. అర్ధరాత్రి రెండున్నర గంటల ప్రాంతంలో నెల్లూరులో రైలు దిగి బస్సులు లేకపోవడంతో సంగం వైపు వచ్చే పేపర్ వ్యాన్‌లో ఎక్కారు. బుచ్చిరెడ్డిపాళెం దాటిన తరువాత వేగంగా వస్తూ మార్గమధ్యంలోని దువ్వూరు సమీపంలో రోడ్డుకు అడ్డంగా ఉన్న రెండు గేదెలను ఢీకొని వ్యాన్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నాగరాజు (45), డ్రైవర్ శ్రీనివాసులు (40) మృతి చెందాడు. ఓ గేదె కూడా మృతి చెందింది. మిగిలినవారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. అలాగే, చెన్నై-కోల్‌కతా హైవేపై శుక్రవారం తెల్లవారుజామున ఆగిఉన్న కంటైనర్ లారీని ఓ లారీ ఢీకొనడంతో కావూరు గ్రామానికి చెందిన మినీ లారీ డ్రైవర్ మొగిలి సతీష్ (30) అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు, వైద్యసిబ్బంది అతికష్టం మీద మృతదేహాన్ని వెలికితీశారు. గాయపడిన క్లీనరు అజయ్‌ను ఆసుపత్రికి తరలించారు. అలాగే, చిత్తూరు మండలం చెర్లోపల్లె వద్ద శుక్రవారం రాత్రి జరిగిన ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతిచెందారు. బంగారుపాళ్యం మండలం మహాసముద్రం గ్రామానికి చెందిన పవన్, మంజు, చరణ్ వారి స్నేహితుడి జన్మదినానికిగాను కాణిపాకం నుంచి బైకులో కేక్ తీసుకొస్తుండగా మినీ లారీ ఢీకొంది. ఈ ఘటనలో ముగ్గురూ అక్కడికక్కడే మృతి చెందారు.

# భారత్‌లో న్యాయబద్ధంగా ఎన్నికలు

**బారి, జూన్ 14:** భారత్‌లో ఇటీవలి ఎన్నికలు అత్యంత న్యాయంగా జరిగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రతి అంచెలోనూ విస్తృత స్థాయి సాంకేతికత వినియోగంతో పూర్తి పారదర్శకతతో నిర్వహించారని తెలిపారు. తాను మరోసారి గెలవడం ప్రజాస్వామ్య ప్రపంచానికంతటికీ విజయంలాంటిదని అభివర్ణించారు. ఇటలీలోని అపూలియాలో జరుగుతున్న జి7 దేశాల కూటమి సదస్సులో శుక్రవారం ఆయన మాట్లాడారు. ఇది జి-7 కూటమి 50వ సమావేశం. ఆహ్వానిత దేశ హెూదాలో హాజరైన మోదీ మాట్లాడుతూ.. సాంకేతికతలో గుత్తాధిపత్యం పోవాలని, ఫలితాలు అందరికీ అందాలని ఆకాంక్షించారు. సమ్మిళిత సమాజానికి పునాది వేసేందుకు, అసమానతలు రూపుమాపేందుకు ఇది అవసరమని పేర్కొన్నారు. కృత్రిమ మేధను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, సురక్షితంగా అందుబాటులోకి తెచ్చేందుకు అన్ని దేశాలతో కలిసి పనిచేస్తూనే ఉంటామని ప్రకటించారు.

# తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ..

మొదటిపేజీ తరువాయి

సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.04 వచ్చిందని టీటీడీ అధికారులు తెలిపారు. టోకెన్లు లేని భక్తులకు 18 నుంచి 20 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని వివరించారు.

**జూన్ 17 నుంచి న అప్పలాయగుంటలో బ్రహ్మోత్సవాలు**

తిరుపతి అప్పలాయగుంటలోని ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జూన్ 17 నుంచి 25వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి.

# డీఎస్సీ అభ్యర్థులకు గుడ్ న్యూస్..

తెలంగాణలో ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డీఎస్సీకి దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు డిగ్రీలో కనీస మార్కుల శాతాన్ని తగ్గించింది. ఈ మేరకు గతేడాది సెప్టెంబరులో జారీచేసిన ఉత్తర్వులను సవరిస్తూ.. తాజాగా విద్యాశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం మరోసారి ఉత్తర్వులు జారీచేశారు. ఇప్పటిదాకా స్కూల్ అసిస్టెంట్, భాషా పండిట్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ల పోస్టులకు జనరల్ కేటగిరి అభ్యర్థులకు డిగ్రీలో కనీసం 50 శాతం మార్కులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ వంటి ఇతర కేటగిరి అభ్యర్థులకు డిగ్రీలో కనీసం 45 శాతం మార్కుల నిబంధన ఉండేది. అయితే జనరల్ అభ్యర్థులకు 45 శాతంగా, ఇతరులకు 40 శాతానికి కుదిస్తున్నట్లు తాజా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. డీఎస్సీకి దరఖాస్తు చేసేవారి సందేహాలు తీర్చేందుకు అధికారులు హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటుచేశారు. సాంకేతిక సహాయం కోసం విద్యార్థులు 91541 14982, 63099 98812 నంబర్లతోపాటు, helpdesk tsdsc2024@gmail.com ఈ-మెయిల్ ద్వారా సంప్రదించవచ్చు.

# పాడిరైతుల సమస్యలు పరిష్కరించాలి

- తెలంగాణ విజయడైరి పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో ప్రగతిభవన్ ప్రజావాణిలో వినతిపత్రం అందజేత
-అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి వినతి పత్రం అందజేత

ప్రజా గొంతుక ప్రతినిధి/హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాడిరైతుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ విజయడైరి పరిరక్షణ సమితి రాష్ట్ర కమీటి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రగతిభవన్ లో ప్రజావాణిలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అలాగే డైరీ సమస్యలు పరిష్కరించాలని రెవిన్యూ,గృహనిర్మాణ సహకార పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు.అనంతరం తెలంగాణ పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ సాదం రమేష్,కో కన్వీనర్ ఇమ్మడి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ విజయడైరి పాడిపరిశ్రమ అభివృద్ధి సమాఖ్య లాలాపేట డైరీకీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల పైన పాడిరైతులు ఆధారపడి బతుకుతున్నారని,గత ప్రభుత్వం 2020 జనవరి నెల నుండి ఇన్సెంటివ్ బకాయిలు ఇవ్వకుండ,పాడిరైతులకు లేని పోని ఆశలు పెట్టి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ శాఖల బ్యాంక్ లలో ఋణాలు ఇప్పించారని,గత 2023 సంవత్సరం అక్టోబర్ నెల నుండి ఇవ్వటికి కూడ పాల బిల్లులు ఇవ్వకుండ మూడు,నాల్గు బిల్లులు పెండింగ్ పెట్టి ఎప్పుడో ఒక బిల్లులు ఇస్తున్నారన్నారు.ఋణాలు ఉన్న రైతులకు నెల ఇంస్టాల్ మెంట్ లు చెల్లించకపోవడం వలన చెక్ బౌన్స్ తో,బయట బ్యాంక్ లో ఋణం తీసుకోవాలన్నా రైతులకు ఇవ్వడం లేదని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.గత 5 నెలలు క్రింద లాలపేట డైరీ ముందు పాడిరైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేసిన క్రమంలో డైరీ యం.డి 20 రోజులలోపు పాల బిల్లులు మొత్తం చెల్లీస్తూ 4 రూపాయలు ఇన్సెంట్ బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చారని,కాని ఇప్పటికి కూడ పాడిరైతుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా విజయడైరి పాడిరైతుల పరిస్థితి ఉందని,పాల బిల్లుల డీడీ లకు ఫోన్ లు చేసిన స్పందన లేదని,ఫోన్ లో కూడా అందుబాటులో ఉండటం లేదని,జి.ఎం కి ఫోన్ చేసిన స్పందన లేదని,గ్రామ డైయిరీలో అడిగితే నిర్లక్ష్యపు సమాధానాలు ఇస్తున్నారన్నారు.ఆవులు బర్రెలు, చనిపోతే పాడి పశువులకు ఇన్సూరెన్స్ పథకం లేదు,డైరీ లో లోన్స్ తీసుకున్నావారికి డైరీ నుండి 10 వేలు సబ్సిడీ ఇస్తామని అన్నారని,దాణా,మినరల్ మిక్షర్, కాల్షియం,పశువులకు సంబందించిన మందులు సబ్సిడీ పైన ఇస్తామని అన్నారు.అవేవీ అందడం లేదన్నారు.కావున వెంటనే పాడిరైతుల సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉల్లిబోయిన సునీల్,తెల్లగొర్ల శ్రీనివాస్ రావు,సొక్క%శీ% రాములు, తదితరులు పాల్గొన్నారు.




## జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో 50% రాయితీ కల్పించాలి



- కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన టీ జె యు అధ్యక్షుడు %వీణ%.షానూర్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్ బాబా ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే ను కలిసి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న వర్కింగ్ జర్నలిస్టు పిల్లలకు 50% రాయితీ కల్పించాలని వినతి పత్రం అందజేశారు.దానికి వారు సానుకూలంగా స్పందించి రాయితీ కల్పించే విధంగా కృషి చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శ్రీనివాస్, జర్నలిస్టు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గోడకూలి.మృతి చెందిన కుటుంబీకులకు రెండు లక్షల పరిహారం





మృతుల కుటుంబీకులని పరామర్శించిన మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

ప్రజా గొంతుక న్యూస్:

మంచిర్యాల లో గురువారం గోడకూలిన దుర్ఘటన లో ముగ్గురు మృతి చెందిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పరామర్శించారు. శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న మృతుల కుటుంబ సభ్యులను కలిసి మీకు అండగా ఉంటానని భరోసాను ఇచ్చారు. మృతుల కుటుంబాలకు రావాల్సిన ఆర్థిక సహకారం అందేలా కృషి చేస్తానన్నారు. కార్మిక శాఖ నుంచి మృతుల కుటుంబాలకు రెండు లక్షల రూపాయలు పరిహారంగా మంజూరు చేయిస్తానని ,ఘటనకు కారణమైన భవన యజమానుల నుండి కూడా నష్టపరిహారం ఇప్పిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.ఎలాంటి అవసరం పడిన తనను సంప్రదించాలని సూచించారు. అలాగే గోడ కూలిన ఘటనకు బాద్యులైన భవన నిర్మాణ యజమానులతో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చర్చించారు. మృతుల కుటుంబాలకు నగదు పరిహారం చెల్లించాలని సూచించగా అందుకు వారు సమ్మతించారు.

## అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనాలు పట్టివేత

//ప్రజాగొంతుక న్యూస్// ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో// జూన్ 14//




మందమర్రి టోల్ గేట్ వద్ద గురువారం ఉదయం 3 గంటల సమయంలో సుమారు 34 గోవులను కౌటాల నుండి హైదరాబాద్ కు అక్రమంగ తరలిస్తున్న రెండు వాహనాలను రాష్ట్రీయ హిందూ పరిషత్ గోరక్ష స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మరియు న్యాయవాది కొట్టే నటేశ్వర్ ఆధ్వర్యములో పట్టుకోవడం జరిగింది. ఈ సమాచారాన్ని మందమర్రి సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ అందించగా గోవులను అక్రమంగా తరలిస్తున్న వాహనాలను పట్టుకొని తరలిస్తున్న వారిని అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నటేశ్వర్ మాట్లాడుతూ ఇలాంటి అక్రమంగా గోవులను రవాణా చేస్తే సహించేది లేదని, రాష్టియ హింద్ పరిషత్ గోరక్ష స్టేట్ ఆధ్వర్యంలో ముందు ముందు చాలా కార్యక్రమంలు చేపట్టి అక్రమంగా తరలించే గోవులను రక్షించి తరలించే వారిపై చట్ట పరముగా శిక్షలు పడేటట్టు చేస్తామని, పోలీస్ లు అక్రమముగా గోవులను తరలించే వారిని అరెస్ట్ చేసి కఠినంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమం లో హిందూ ధర్మ రక్ష పరిరక్షకుడు కర్ణకంటి రవీందర్, నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై వైఖరికి నిరసనగాగద్వాల న్యాయవాదుల విధుల బహిష్కరణ...

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లా కేంద్రానికిచెందినన్యాయవాదులు శుక్రవారం కోర్ట్ విధులనుబహిష్కరించారు. సివిల్ వివాదంలో తలదూర్చడంతో పాటు ప్రశ్నించిన న్యాయవాది ఇ.సురేష్,గౌడ్,నుదుర్భాషలాడి, బెదిరింపులకు దిగిన అయిజ ఎస్ఐ విజయ భాస్కర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, స్థానిక న్యాయవాదులుఆందోళన చేపట్టారు.

అందులో భాగంగా జిల్లా న్యాయస్థానసముదాయ ప్రధాన గేటు ముందు కొద్దిసేపుతమనిరసనను వ్యక్తం చేస్తూ ఎస్ఐ కు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. అక్కడి నుంచి ర్యాలీగా వెళ్లి గద్వాల డీఎస్పీసత్యనారాయణకువినతిపత్రంసమర్పించారు. అంతకన్నాముందు కోర్ట్ విధులను బహిష్కరించి జిల్లాప్రధానన్యాయమూర్తికుషకి,ప్రిన్సిపల్,సీనియర్ సివిల్ జడ్జి గంటా కవితతో పాటుఅదనపు జూనియర్ సివిల్ జడ్జి ఉదయ్ నాయక్ లకు వినతిపత్రాలనుఅందజేశారు.

ఈ సందర్భంగా గద్వాల బార్ అసోసియేషన్ అధ్యక్షులుఆర్.రఘురామిరెడ్డి మాట్లాడుతూ అయిజ పోలీస్ స్టేషన్ తో పాటు జిల్లాలో ఉన్న దాదాపు అన్ని పోలీస్ స్టేషన్లలో ఎస్ఐలుసివిల్ తగాదాల్లోతలదూర్చుతున్నార నీ వారన్నారు. పోలీసులను సివిల్ తగాదాల్లోతలదూర్చవద్దనిఅత్యున్నత,ఉన్నతన్యాయస్థానాలతోపాటుఉన్నతాధికారులు ఎన్ని మార్లుచెప్పినకిందిస్థాయిలోఈఉత్తర్వులుఅమలు కావడం లేదన్నారు. పైగాప్రశ్నించినపౌరులనుభయాందోళనలకు గురిచేస్తున్నారన్నారు.



ఈఆందోళనకార్యక్రమంలోబార్అసోసియేషన్ఉపాధ్యక్షుడు మహ్మద్ ఖాజమొహినుద్దీన్, ప్రధాన కార్యదర్శి కొండాపురంషఫీవుల్లాతో పాటుసీనియర్,జూనియర్ న్యాయవాదులు తదితరులుపాల్గొన్నారు.

### బడిబాట కార్యక్రమంలో భాగంగా కతాల్ గూడ

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్//నల్లగొండ జిల్లా//

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని కొత్తపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చామల చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా నల్లగొండ పట్టణంలోని కతాల్ గూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఒకటవ తరగతిలో చేరిన చిన్నారులకు నిర్వహించిన “సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి” ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం రెండు జతల ఉచిత యూనిఫాంలు,ఉచిత పాఠ్యపుస్తకాలు,వర్క్ బుక్ లు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో కార్పోరేట్ స్థాయి మౌలిక వసతులు కల్పిస్తుందని అన్నారు. విద్యార్థులకు కూర్చోవడానికి డ్యూయల్ డెస్క్ లు, గ్రీన్ బోర్డులు,రక్షిత మంచినీటి సౌకర్యం, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించడానికి వారానికి మూడు గుడ్లు మరియు సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, వారానికి మూడు రోజులు రాగిజావ అందించడం జరుగుతుందన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యాబోధనకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని అన్నారు.కతాల్ గూడ పాఠశాలలో వార్డు పెద్దలు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ మరియు తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుతున్నదని అన్నారు. ఇంకనూ వేలకు వేలు ఖర్చు చేసి తమ పిల్లలను ప్రయివేటు పాఠశాలలకు పంపుతున్న తల్లిదండ్రులు ఎవరైనా ఉన్నట్లయితే అన్ని వసతులతో నాణ్యమైన విద్యాబోధన అందించే ప్రభుత్వ పాఠశాలల్లో తమ చిన్నారులను చేర్పించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తరాల పరమేశ్ యాదవ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దండెంపల్లి సరోజ,వార్డు పెద్దలు కంకణాల నాగిరెడ్డి,దండెంపల్లి సత్తయ్య,పజ్జూరి ఇంద్రయ్య,దండెంపల్లి సత్తయ్య,పజ్జూరి పరమేశ్,కోరె అంజయ్య, ఆర్పీ మమత, అంగన్వాడీ టీచర్ రమాదేవి,ఆశా కార్యకర్త సైదమ్మ,సునిత,రాధిక, పార్వతమ్మ, పామనగుండ్ల కళావతి, దాసరి ప్రశాంత్, ఉపాధ్యాయులు చాంద్ బీ,పాలబిందెల రాజశేఖర్,ఆరోగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.




# గుగూస్ నుండి.ఆసిఫాబాద్, కరీంనగర్ బస్సు సౌకర్యం కల్పించండి

చంద్రపూర్ డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు గుడ్ల శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మహారాష్ట్ర చంద్రాపూర్ గుగ్గుస్ డివిజనల్ ట్రాన్స్‌పోర్ట్ అధికారి కి గురువారం కాంగ్రెస్ నాయకులు చంద్రపూర్ తాలూకా జిల్లా ఉపాధ్యాయులు గుడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ పురుషోత్తం వివాయే, చంద్రపూర్ శివసేన ఉద్ధవ్ ఠాక్రే ఘూట్. శరత్ పవర్ రాష్ట్రవాది కాంగ్రెస్ ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసినారు గుగ్గూస్ నుండి ఆసిఫాబాద్ మంచిర్యాల మీదుగా కరీంనగర్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు ఇక్కడ ఉపాధి కోసం తెలుగు ప్రజలు ఎన్నో సంవత్సరాల నుండి వేలాది మంది ఉపాధి చేసుకుంటూ జీవిస్తున్నారు వారి స్వగ్రామాలకు వెళ్లడానికి బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బంది పడుతున్నారు అని లేఖలో పేర్కొన్నారు చంద్రపూర్ బస్ డిపో మేనేజర్ పురుషోత్తం స్పందిస్తూ ప్రజల సౌకర్యార్థం కొరకు బస్సులు నడిపిస్తామని హామీ ఇచ్చినారుఈ కార్యక్రమంలో గుగ్గుస్ లోకల్ నాయకులు రోషన్ పచారే, చేతన్ (బంటీ) ఘోర్పడే, గణేష్ షెండే, అమిత్ బోర్కర్, దిలీప్ పిట్టల్వార్, ఆనంద్ రామిల్ల, శేఖర్ తంగ్లపెల్లి, సూరజ్ కన్నూర్, షాజద్ షేక్, విజయ్ మాట్ల,గుగ్గూస్ జనతా జనార్దన్ పాల్గొన్నారు



### ముస్లీమ్ మహిళకు బక్రీద్ తోఫా

# పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు





ప్రజా గొంతుక న్యూస్

మంచిర్యాల జిల్లా పట్టణంలో శుక్రవారం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తన తండ్రి కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్టు ద్వారా తన నివాసం లో.ముస్లీమ్ మహిళలకు బక్రీద్ తోఫాను అందించారు. ఈసందర్భంగా మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో.రంజాన్ తోఫా ఇవ్వలేకపోయానని ఎన్నికల్లో గెలిచిన తర్వాత సేవా కార్యక్రమాలు నిలిచిపోతాయనే అపోహలకు తావు లేదని అన్నారు. ట్రస్టు ద్వారా పదేళ్లు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానన్న హామీ కచ్చితంగా అమలు చేస్తానని భరోసా ఇచ్చారు. ఎన్నికల్లో ఓడిపోయినా తాగునీరు చాలివేంద్రాలు, తాగునీరు సరఫరా ,బతుకమ్మ పండుగకు మహిళలకు చీరలు, రంజాన్ ,బక్రీదు పర్వదినాలకు తోఫాలు ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. కరోన సమయంలో మాత్రమే సేవలలో అంతరాయం ఏర్పడిందన్నారు. ఎన్నికల్లో తనని గెలిపిస్తే తాగునీరు సరఫరాలో అసౌకర్యం లేకుండా చేస్తానని మాటను నిలబెట్టుకున్నానని తెలిపారు. సంక్రాంతి నుంచి ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరును అందిస్తున్నానని కొన్ని వాడల్లో సాంకేతిక సమస్యలు ఉన్నందున నీటి సరఫరాలో కొంత అసౌకర్యం ఏర్పడుతుందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

### తెలంగాణ దళిత సమ్మేళన సభ కరపత్రాన్ని ఆవిష్కరించిన జిల్లా

## అధ్యక్షులు పోలే రవి మరియు నాగార్జున సాగర్ నియోజకవర్గ అధ్యక్షులు లింగాల ప్రభాకర్

ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్//నల్లగొండ జిల్లా// నాగార్జున సాగర్ నియోజక వర్గం//

నల్లగొండ జిల్లా అనుముల మండల కేంద్రంలోతెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నల్లగొండలో నిర్వహించే ఉమ్మడి నల్లగొండ జిల్లా తెలంగాణ దళిత సమ్మేళన సభ కరపత్రాన్నిఆ సంఘం జిల్లా అధ్యక్షుడుపోలే రవి నాగార్జున సాగర్ నియోజకవర్గ అధ్యక్షులు లింగాల ప్రభాకర్ విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల నిరంతర అభివృద్ధి కోసం ఈ సంఘం వారిని చైతన్య పరుస్తూ ప్రభుత్వాలు ఆ వర్గాల ప్రజలకు అందించవలసిన మౌలిక వసతులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వారి హక్కుల కోసం పోరాటం చేస్తుందని అంతేకాకుండా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలను దళితుల్లో ఉండబడిన అన్ని వర్గాలకు అందేందుకు ప్రభుత్వాలు మేధావులు విద్యాధికులు సామాజికవేత్తలు ప్రజా ప్రతినిధులు శ్రేయోభిలాషులు అందరూ కృషి చేయాలని కోరారు ఈ సందర్భంగా ఈనెల 21వ తారీఖున నల్లగొండలో జరిగే ఉమ్మడి జిల్లా దళిత సమ్మేళన సభను అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో అనుముల మండల కన్వీనర్ దుబ్బ కోటేష్ సుధాకర్ దుబ్బ రాములు పగిడిమర్రి రామయ్య గాలిమెట్టి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ లో ఉన్న తునికాకు బోనస్ వెంటనే చెల్లించాలి







ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//వెంకటాపురం

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని

సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి

పెండింగ్ లో ఉన్న తుని కాక బోనస్ సొమ్ములు వెంటనే ఇవ్వాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు చెల్లించాల్సిన బోనస్వములు వెంటనే చెల్లించాలని కోరుతూ గురువారం వాజేడు, వెంకటాపురం మండలాలకు చెందిన 30 గ్రామాల తునికా కార్మికులు వందల సంఖ్యలో మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అటవీశాఖ డివిజన్ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. తునిగాకు కార్మికుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అటవీశాఖ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ 2016 నుంచి కునికా కార్మికులకు చెల్లించాల్సిన బోనస్ సొమ్ములు ఇంతవరకు చెల్లించడంలో స్థానిక అధికారులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. గతంలో సిపిఐ ఎం, గిరిజన సంఘం ఆధ్వర్యంలో బోనస్ చెల్లింపుల్లో జరుగుతున్నా జాప్యం జిల్లా అటవీ శాఖ సృష్టికి తీసుకెళ్లామన్నారు. ఎకౌంట్లో తప్పులు, ఐఎఫ్ఎస్సి కోడ్ మారడం వల్ల కొందరి అకౌంట్లో తుని కాకు బోనస్ సొమ్ములు జమ కాలేదు అని సరిచేసి తునికాకు బోనస్ సొమ్ములుజమ చేస్తామని హామీని ఇచ్చారు. హామీ ఇచ్చి ఆరు నెలలు గడుస్తున్నా ఇంతవరకు తునికాకు కార్మికులకు కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం వహించడంతో నేటికీ బోనస్ సొమ్ములు జమ కాలేదన్నారు. ఈ ఏడాది తునిగా తునికాకు సేకరించిన కార్మికులకు నెలగడుస్తున్న ఇంతవరకు కార్మికులకు సొమ్ములు చెల్లించడంలో అధికారులు జాప్యం చేస్తున్నారన్నారు.

విషయాన్ని జిల్లా అటవీ శాఖ అధికారి దృష్టికి ఫోన్లో తీసుకువెళ్లడంతో. రేపు గ్రామానికి ఒకరు చొప్పున డివిజన్ అటవీశాఖ కార్యాలయానికి రావాలని, వారి సమక్షంలో బోనస్ సొమ్ములు చెల్లింపులపై చర్యలు తీసుకుంటామని హామీని ఇవ్వడంతో ధర్నాను విరమించారు, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొప్పుల రఘుపతి, గ్యానం వాసు, జిల్లా కమిటీ సభ్యులు వంకా రాములు,, కుమ్మరి శ్రీను, నాయకులు దామోదర్, కట్ల నరసింహ చారి, 30 గ్రామాల తునికాకు కార్మికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోని ప్రైవేట్ పాఠశాలలకు పర్మిషన్స్ రద్దు చేయాలి జనసేన పార్టీ సీనియర్ నాయకులు..చందు నాయక్

ప్రజా గొంతుక జోన్ 14 డివిజన్ ప్రతినిధి

సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

దేవరకొండ నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నాయకులు చందు నాయక్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. విచ్చలవిడిగా అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేస్తు ప్రైవేట్ పాఠశాలలో ప్రవేశపెట్టిన విద్య హక్కు చట్టాన్ని ఉలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో 20 శాతం పేద విద్యార్థులకు విద్య అందించాల్సి ఉండగా పట్టించుకోకుండా ప్రవేట్ యజమానులు దోపిడీకి పాల్పడుతున్నారు ఇది ఇలా ఉండగా బస్సులు పర్మిషన్ లేకుండా ఫిట్నెస్ కూడా చూసుకోకుండా పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు ప్రైవేట్ పాఠశాలల యజమానులు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుని పట్టించుకోకుండ ఇష్ట రాజ్యం నడిపిస్తున్నారు ప్రైవేట్ పాఠశాలలు చేస్తున్న దోపిడీని ప్రభుత్వం అరికట్టాలన్నారు వివిధ మండలాల్లో ఉన్న ఎంఈవోలు చూసి చూడనట్టుగా వ్యవహరించడం సరైనది కాదని అన్నారు జిల్లా అధికారులు అస్సలు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు వెంటనే ప్రైవేట్ పాఠశాలలపై ఒక ప్రత్యేక టీముని ఏర్పాటు చేసి నియమ నిబంధనలను పాటించని ప్రైవేట్ పాఠశాలల పర్మిషన్ వెంటనే రద్దు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మంగు నాగరాజు కృష్ణ విజయ్ జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ధర్మ రక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద యువకుడికి ఆర్థిక సహాయం




ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్//నల్లగొండ జిల్లా//నాగార్జున సాగర్ నియోజక వర్గం// పెద్దవూర//

నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం వెల్మగూడెం గ్రామం దళిత కుటుంబానికి చెందిన ఆడెపు దేవయ్య కుమారుడు ఆడెపు సతీష్ కి గుండె సమస్య ఉందని తెలుసుకున్న గ్రామానికి చెందిన ఫౌండేషన్ సభ్యులు చిట్టిమల్ల సరేష్ మరియూ చెన్నం గంగ ధర్మ రక్షా ఫౌండేషన్ కి సమాచారం అందించగా స్పందించి, ఫౌండేషన్ అద్యక్షులు అనుముల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో సతీష్ కుటుంబ సభ్యులను కలిసి వారికి వైద్య ఖర్చుల నిమిత్తం 5000రూ.ఆర్థిక చేయూత అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సలహాదారులు కమ్మంపాటి కృష్ణ %ఌ% కొమ్ము రాందాస్, ప్రధాన కార్యదర్శి మేకల సతీష్, కార్యదర్శి లు గోలి మోహన్ %ఌ% మేదరి సైదులు,సహ కార్యదర్శి లు లాలూ గౌడ్ %ఌ% చింతకాయల అంజి, కోశాధికారి అయితరాజు నాగరాజు మరియూ సభ్యులు గోవింద్ నాయక్, లచ్చు నాయక్, గ్రామ యువత పాల్గొన్నారు.

## రోడ్డును ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తులకు జరిమానాలు విధించిన మునిసిపల్ కమిషనర్





ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్//నల్లగొండ జిల్లా//నాగార్జున సాగర్ నియోజక వర్గం// హాలియా మున్సిపాలిటీ//

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీలోని అంగడి బజారులో రోడ్డును ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తులకు 5500 రూపాయలు జరిమానాలు విధించిన హాలియా మున్సిపల్ కమిషనర్ యం డి మున్వర్అలీ ఇట్టి జరిమానా కార్యక్రమంలో హాలియా ఎస్ఐ సతీష్ రెడ్డి పోలీసులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మన గ్రోమోర్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు





వలిగొండ జూన్ 13 ప్రజా గొంతుక ప్రతినిధి.

వలిగొండ మండలంలోని వెలువర్తి గ్రామంలో. శుక్రవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మార్కెటింగ్ మేనేజర్ రాజకుమార్.మాట్లాడుతూ రైతులు రసాయనక ఎరువులు వాడాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో మేనేజర్ సురేష్ మార్కెటింగ్ మేనేజర్ జానకయ్య మన గ్రోమోర్ వలిగొండ మేనేజర్ రమేష్ పిల్డ్ ఆఫీసర్ రాజు అనిల్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ చంద్రయ్య రైతులు అంజయ్య సాలయ్య పాపయ్య బాలకృష్ణ ఉపేందర్ సురేష్ రాములు కిరణ్ దయాకర్ మరియు తదితరు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమ పోరాటంలో జేఏసీ కన్వీనర్ గా పనిచేసిన లక్ష్మారెడ్డి

వలిగొండ జూన్ 13 ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడుతున్న సమయంలో వలిగొండలో అన్ని రాజకీయ పార్టీలతోకలిసి జేఏసీగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఈ జేఏసీ.కన్వీనర్ గా వలిగొండ మండలంలోని కేర్చిపల్లి గ్రామానికి చెందిన తొలి తరం ఉద్యమకారుడు కళ్లెం లక్ష్మారెడ్డి జేఏసీ చైర్మన్.గా ఉంటూ. అందరిని మమేకం చేసి పోరాటం ఉధృతం చేసి మండలంలో తిరుగులేని ఉద్యమ సారధిగా కొనసాగినాడు కళ్లెం లక్ష్మారెడ్డి తొలితరం చూసిన వ్యక్తి మళ్లీ మళ్లీ దశ ఉద్యమంలో చురుకుగా పాల్గొని. అనేకమందికి పోరాట పటిమ అందించిన కళ్లెం లక్ష్మారెడ్డి ఉద్యమ పోరాటాలను అభినందన తెలుపుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

## పెప పల్లి మండలానికి చెందిన మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోడియ నాయక్



ప్రజా గొంతుక జూన్ 14 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ అస్వస్థతతో గురై హైదారాబాద్ లోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొన్న దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ బాధితుని పరామర్శించి,అతని ఆరోగ్య విషయాలని వైద్య అధికారులకు అడిగి తెలుసుకొని, మెరుగైన చికిత్స అందించాలని వైద్య అధికారులకు సూచించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ . అనంతరం బోడియ నాయక్ త్వరగా కొలువాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

వారి వెంట నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు స్కూల్ బస్సులు సీజ్...!




### స్కూల్ బస్సులను తనిఖీ చేసిన ఎం.వి.ఐ వరప్రసాద్.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

బస్సు ఫిట్నెస్ మరియు టాక్స్ కట్టకపోవడంతో స్కూల్ బస్సులు సీజ్.

ఖమ్మం జిల్లా బోనకల్ మండలం లో పాఠశాలలు ప్రారంభం అవుతుండటంతో స్కూళ్ళ, కాలేజీల బస్సులను ఎం.వి.ఐ వరప్రసాద్ తనిఖీలు చేపట్టారు. పాఠశాలలు ప్రారంభం కావడంతో విద్యార్థులను రవాణా చేసే స్కూల్ బస్సు లపై ఫోకస్ పెట్టారు. నిబంధనలు పాటించని స్కూలు బస్సులపై వేటు వేస్తున్నారు. ఫిట్నెస్ , టాక్స్ లేకుండా నిబంధనలను పాటించని రెండు స్కూల్ బస్సులును సీజ్ చేశారు.స్కూల్ యాజమాన్యాలకు ఎం.వి.ఐ వరప్రసాద్ ఫిట్నెస్, ఇన్సూరెన్స్, పర్మిట్, డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్, ఫయర్ సేఫ్టీ కిట్, ఫస్ట ఎయిడ్ కిట్ అన్ని తప్పనిసరిగా ఉండాలి అని యాజమాన్యానికి చెప్పి క్షణంగా తనిఖీలు చేస్తున్నారు.

## ప్రెషర్ బాంబు పేలి మహిళకు తీవ్ర గాయాలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// వెంకటాపురం

ములుగు జిల్లా వెంకటాపురం మండల శివారు చొక్కల గ్రామానికి చెందిన సుమారు 100 మందికి పైగా గ్రామస్తులు గురువారం ఏకో జామున చతిస్గడ్ సరిహద్దుల్లోని కొండలపై వెలసిన మేడం మల్లన్న దర్శనార్థం కాలినడకన తరలి వెళ్లారు ఈ క్రమంలో బెడం మల్లన్న సమీప కొండల వద్ద ధర్రా సునీత అనే మహిళ మావోయిస్టులు అమర్చిన ప్రెషర్ బాంబుపై కాలు పడటంతో బీకర శబ్దంతో పేలుడు సంభవించింది దీంతో సునీత పాదం పేలుడుకు చిత్రం అయింది వెంటనే సహచార తీర్థయాత్ర గ్రామస్తులు ప్రయాణాన్ని మానుకొని ఆమెను జెట్టీలు కట్టి హుతాహూటీగా ప్రభుత్వ వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు గురువారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో వైద్యశాలకు తీసుకువచ్చారు ఈ సమాచారం తెలిసిన వెంటనే వెంకటాపురం పోలీసులు సైతం ఆరా తీసి సహాయ చర్యల్లో పాల్గొన్నారు ఇటీవల కాలంలో ప్రెషర్ బాంబు పేలు వాజేడు మండలం కూడా సంఘటన చేసుకుంది జంగాపురం గ్రామస్తుడు అయిన కొంగాల అడవి ప్రాంతంలో బాంబు పై కాలు పడటంతో బాంబు పేలి అక్కడికక్కడే మృతి చెందాడు ఈ సంఘటన మరువక ముందే సరిహద్దుల్లోని దట్టమైన అడవుల్లో మరో బాంబు పేలడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు కాదా ప్రెషర్ బాంబు పేలుడు ఘటనపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది

## ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో జిలుగుమాడు వాస్తవ్యులు ప్రజావేదిక తెలుగు దినపత్రిక విలేఖరి దోర్నాల సంతోష్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి కేక్ కటింగ్ మరియు మహోన్నతమైన అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణ భోజనం అందజేసిన సంతోష్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు సంతోష్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు. మధిర రెస్క్యూ టీం. ఆదరణ సేవ ఫౌండేషం 9963115303 నిస్సి.

# ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదాతలకు అభినందనలు.

## -48 సార్లు రక్తదానం చేసిన ఇండియన్ రెడ్ క్రాస్ లైఫ్ మెంబర్ షేక్ మన్సూర్ అలీ

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్



రక్తదానంపై అవగాహన లేనప్పుడు ప్రస్తుత టెక్నాలజీ పరికరాలు బ్లడ్ బ్యాగులు అందుబాటులో లేనప్పుడు కూడా గత 25 సంవత్సరాల క్రితం కాంపౌండర్ గా హుజూర్ నగర్ లో నూతక్కి నర్సింగ్ హోమ్(డా.జంగయ్య) సుజాత నర్సింగ్ హోమ్ (డా.పీ ఎస్ జే మనోహర్, డా.సుజాత మనోహర్)లలో పనిచేస్తూ రక్తదానం చేయాలంటే భయపడే రోజుల్లో కూడా హుజూర్ నగర్ కోదాడ మిర్యాలగూడ నల్లగొండ లోని వివిధ నర్సింగ్ హోమ్ లలో ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ క్యాంపు లలో ఇండియన్ రెడ్ క్రాస్ లైఫ్ మెంబర్ గా నేటి వరకు 48 సార్లు స్వచ్ఛందంగా ఓ పాజిటివ్ రక్తాన్ని అనేకమంది పేద ప్రజలకు మహిళలకు అత్యవసర ప్రమాద సమయాలలో అత్యవసర ఆపరేషన్లలో స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సర్టిఫికెట్లు పొందిన షేక్ మన్సూర్ అలీ నేటి యువతకు ఆదర్శం నేటికీ ఎవరైనా ఓ పాజిటివ్ రక్తం కావాలంటే స్వచ్ఛందంగా రక్తదానం చేస్తూ ప్రజల ప్రభుత్వాధికారుల రెడ్ క్రాస్ ప్రతినిధుల ప్రశంసలు పొందుతూనే ఆర్ఎంపి గ్రామీణ వైద్యునిగా హుజూర్ నగర్ పట్టణంలో పనిచేస్తూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు సలహాలు అందించటంతో పాటు రక్తదానం వలన కలిగే లాభాలను యువతకు స్నేహితులకు బంధువులకు వివరిస్తూ రక్తదానాన్ని ప్రోత్సహిస్తూ వస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి అత్యవసరంగా రక్తదానం చేయడం ప్రాణాల్ని కాపాడటం ఎంత అవసరమో తెలియజేస్తూ వస్తున్నారు. ఆరోగ్యవంతులు ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని కోరారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదాతలకు అభినందనలు తెలియజేశారు

## ప్రభుత్వం ఈ భూములపై పునరాలోచన చేయాలి



### /త్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న వివిధ గ్రామాల రైతులు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, చిన్నకొండూర్ రెవిన్యూ పరిధిలోని త్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోయే రైతుల విషయమై ఆర్డీఓ ను కలిసి వినతి పత్రం అందజేశారు. చిన్నకొండూరు రెవిన్యూ పరిధిలోని గ్రామాలు తూర్పుగూడెం, మందోళ గూడెం,సింగరాయ చెరువు,లింగారెడ్డి గూడెం గ్రామ రైతులు మాట్లాడుతూ మాకు వారసత్వంగా వస్తున్న భూములను ప్రభుత్వం ఆర్. ఆర్.ఆర్ పరిధిలోకి తీసుకుంటుంది. దీని వలన ఇటి గ్రామల రైతుల కుటుంబాలు జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి వుంటుంది కాబట్టి ఇటీ భూమిని ఇవ్వలేము కాబట్టి ప్రభుత్వం ఈ భూములపై పునరాలోచన చేసి అలైన్మెంట్ మార్చి మా రైతులకు న్యాయం చేయగలరని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు భూర్గు కృష్ణారెడ్డి గంగాదేవి సైదులు చిరిక సంజీవరెడ్డి బోరెం ప్రకాశ్ రెడ్డి బొరెం శ్రీనివాస్ రెడ్డి బి పద్మ రెడ్డి ఏం క్రిష్ణరెడ్డి జి రాకేష్ రెడ్డి ఏం జంగారెడ్డి బి శంకర్ రెడ్డి జి సుధాకర్ రెడ్డి ఏం పి రెడ్డి జి యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## మినీ గూడ్స్ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు ఎల్లయ్య అకాల మరణం



ప్రజాగొంతుక న్యూస్/చౌటుప్పల్

యదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం,దండు మల్కాపురం గ్రామంలో శ్రీ అందోల్ మైసమ్మ మినీ గూడ్స్ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు చిలువేరు ఎల్లయ్య గుండె నొప్పితో అకాల మరణం చెందడం జరిగింది ఇతనికి భార్య ఒక కుమారుడు కుమార్తె కలరు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భాష, ఎల్లయ్య భౌతికాయంపై పూలమాల వేసి పుష్ప గుజ్జాలు ఉంచారు భాష మాట్లాడుతూ ఎల్లయ్య మినీ గూడ్స్ సంఘం కోసం ఎనలేని కృషి చేశారని వీరు తాను చేస్తున్న పనిని నమ్ముకుని ఇటు సంఘాన్ని తన పనిని నమ్ముకుని సంగం బలోపేతం కోసం అనేక మైన పోరాటాలు చేశారని ఎల్లయ్య మరణం సంఘానికి తన స్నేహితులకు తీరని లోటుని ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల వలె ఎల్లయ్య కుటుంబాని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ యూనియన్ అధ్యక్షులు జొన్నకండి దేవయ్య ప్రధాన కార్యదర్శి బదులు లింగస్వామి నాయకులు దేవరాయ సుధాకర్ దేవరాయ కృష్ణ ఓరుగంటి శ్రీను గౌడ్ కొండ్రెడ్డి యాదగిరి కప్పరి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు మంచి చేతి వ్రాత నేర్చుకోవాలి





### - ఎస్.ఆర్.ట్యూషన్ హ్యాండ్ రైటింగ్ సమ్మర్ క్యాంప్ ముగింపు క్లాసులో కౌన్సిలర్ సమద్

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

విద్యార్థులు మంచి చేతి వ్రాత నేర్చుకోవాలని ఎస్.ఆర్.ట్యూషన్ హ్యాండ్ రైటింగ్ సమ్మర్ క్యాంప్ ముగింపు క్లాసులో కౌన్సిలర్ సమద్ అన్నారు.జిల్లా కేంద్రంలో ఎస్.ఆర్ ట్యూషన్ అకాడమి వారు సమ్మర్ సెలవులో పిల్లలకు సమ్మర్ హ్యాండ్ రైటింగ్ క్యాంప్ ఏర్పాటు చేశారు.టెస్ట్ అనంతరం వారికి సర్టిఫికెట్స్ బహుకరించడం జరిగింది.కార్యక్రమ ముఖ్య అతిధి సమద్,అకాడమి నిర్వాహకులు అన్వర్ మాట్లాడుతూ ఎస్.ఆర్ ట్యూషన్ అకాడమీ గత సంవత్సరం ఏర్పాటు చేయడం జరిగిందని,విద్యార్థులకు బేసిక్స్ తో పాటు విద్యార్థులకు స్పీచ్ నైపుణ్యాలు,స్టేజ్ ఫియర్ లేకుండా వివిధ యాక్టివిటీస్ నేర్పించడం జరుగుతుందన్నారు.అనంతరం ట్రైనర్ మేరాజ్ మాట్లాడుతూ లుసీడ హ్యాండ్ రైటింగ్ ను రాష్ట్రంలో లో పది వేల మంది విద్యార్థులకు నేర్పిస్తున్నాను అని తెలిపారు.విద్యార్థులకు ఇంట్రెస్ట్ ఉంటే ఏది అయిన సాధించవచ్చు.ఎస్.ఆర్ ట్యూషన్ విద్యార్థులు ఇంట్రెస్ట్ తో తక్కువ సమయంలో లూసిడ హ్యాండ్ రైటింగ్ నేర్చుకున్నారు చాలా సంతోషంగా ఉంది అని కొనియాడారు.అనంతరం ట్రైనర్ ని శాలువతో సత్కరించారు.

# మైసమ్మ బోనాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి.

### మౌలిక వసతులు కల్పించాలని, శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ వినతిపత్రం అదజేసిన 8వ వార్డు కౌన్సిలర్ విజయలక్ష్మి

రాజేంద్రనగర్ /ప్రజా గొంతుక

రాజేంద్ర నగర్ నియోజకవర్గలోని శంషాబాద్ మున్సిపాలిటీలోని 8వ వార్డు లో పోచమ్మ గడ్డ, సంజయ్ వాడ, బృందావన్ టౌన్షిప్ లోని పోచమ్మ మైసమ్మ ఉమ్మడి బోనాల సందర్భంగా ప్రతి సంవత్సరం సికింద్రాబాద్ లస్కర్ బోనాల పండగ ఉత్సవాలు ప్రతి సంవత్సరం పురాతన గ్రామ దేవతల బోనాలు ఘనంగా నిర్వహిస్తారని, ఈ బోనాలకు, శంషాబాద్ మున్సిపాలిటీలోని, దేవాలయాలకు, పారిశుద్ధ్య పనులు, కలర్స్, లైటింగ్స్ అన్ని సర్వం సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్ సుమన్ రావుకు వినతి పత్రన్ని శంషాబాద్ మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ తోకల విజయలక్ష్మి, యువ నాయకులు తోకల మురళీకృష్ణ అందజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతి ఏటా అంగరంగ వైభవంగా జరిగే బోనాల ఉత్సవాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని కోరారు.



వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల పనితీరును పరిశీలించి, రానున్న వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని మున్సిపాలిటీలో తీసుకోవలసిన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి .



అనంతరం వారి వక్తిగత క్యాంప్ కార్యాలయంలో లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీచేసారు.



## ఘనంగా గుర్రపు బాలరాజు జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుర్రపు బాలరాజు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శాలువతో సత్కరించి ,శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ దేవుడిని వేడుకుంటున్నట్లుగా తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా సందీప్, దిడిగా రమేష్ ,జ్యోతి భాస్కర్ ,ఎద్దు హరీష్, అక్కిరెడ్డి శ్రీధర్, కనకయ్య, నీలం రమేష్, దేవరకొండ రమేష్, మల్లయ్య పాల్గొన్నారు.



# ఈ బురద నీరుని మేము తాగలేము మహాప్రభు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ శుక్రవారం సందర్శించడం జరిగిందని పార్టీ మండల కార్యదర్శి కొండ కౌశిక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామంలో గత కొంతకాలంగా లీకేజ్ అయ్యి వాటర్ పైపులలోకి చేరడం జరుగుతుందని స్థానిక ప్రజలు తెలిపారు.ఈ సమస్యని అధికారుల దృష్టి కీ ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకున్న పాపాన పోలేదని బాధితులు గోడు వెళ్లబుచ్చారన్నారు.ఇటీవల కాలంలో చర్ల మండల వ్యాప్తంగా కొత్తపల్లి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో మలేరియా డెంగ్యూ జ్వరాల బారిన పడ్డారని మండిపడ్డారు.దీనికి కారణం కచ్చితంగా అధికారుల నిర్లక్ష్యవైఖరే అని మాస్ లైన్ పార్టీ భావిస్తున్నది అని అన్నారు. ఇలాంటి దుర్వాసన. బురద తో వచ్చే నీళ్లను మీరైతే తగుతారా అని ఆయన ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే మాస్ లైన్ పార్టీ చూస్తూ ఊరుకోదని అన్నారు.ప్రజల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించి వారి ప్రాణాలకు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల బాధితుల ఐక్యం చేసి ఉద్యమ బాట పడతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు చెన్నం మోహన్, గ్రామస్తులు



సత్యవతి,సౌజన్య, గోపమ్మ, హైమావతి, రాంబాబు, రవీంద్ర, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి ఆంజనేయులు గ్రంథాలయం కు10 ఈజీ చైర్స్ వితరణ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల లోని శాఖా గ్రంథాలయంలో చదువరులకు సౌకర్యంగా ఉండాలనే ఉద్దేశంతో రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి ఆంజనేయులు యొక్క 5,000/- వితరణతో సుమారు 10 ఈజీ ఛైర్స్ ను మీకోసం మేమున్నాం టీం ఛైర్మెన్ లయన్ నీలి ప్రకాష్ చేతుల మీదుగా గ్రంథాలయ బాద్యులు చుక్కబొట్ల వంశీ కృష్ణ కు అందజేయడం జరిగింది. చర్ల పట్టణానికి చెందిన పలువురు దాతలు ముందుకు వచ్చి,తమకు తోచిన విధంగా గ్రంథాలయ వనరులు పుస్తకాలు, కుర్చీలు,ఫ్యాన్ లు, కూలర్లు మొదలైనవి సమకూర్చడం ఎంతో గొప్ప విషయమని, విద్యార్థినీ విద్యార్థులు మరియు నిరుద్యోగులు ఈ సౌకర్యాలను జాగ్రత్తగా వినియోగించుకుని జీవితంలో ఎంతో ఎత్తుకు ఎదగాలని, ఈ విజ్ఞాన భాండారంతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని లయన్ నీలి ప్రకాష్లి మాట్లాడుతూ తమ ఆకాంక్షను తెలిపారు. ఈ కార్యక్రమంలో శిరిపురపు శివ, గూడూరు కృష్ణమూర్తి, చంటి, మర్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నాగూర్ కే లో సామూహిక అక్షరాభ్యాసం



చైర్మన్ మహానంద, కంగ్టి, జూన్ 14, ప్రజా గొంతుక న్యూస్:-

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలంలోని నాగూర్ కే ఎంపీపీఎస్ పాఠశాలలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ మహానంద తొలుత సరస్వతి చిత్రపటానికి పూజలు చేశారు. అనంతరం, చిన్న పిల్లలచే అక్షరాభ్యాసం చేపట్టారు. ప్రాథమిక విద్యాభ్యాసం మెరుగుపరచాలని ఛైర్మన్ టీచర్లను కోరారు. విద్యార్థులకు యూనిఫామ్ నోట్ బుక్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతి సెక్రెటరీ ప్రదీప్ కుమార్, హెచ్ఎం నర్సింలు, టీచర్ ప్రభాకర్ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ నక్ష బాటను పునరుద్ధరించండి



స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన కేర్చి పల్లి... రైతులు.

**వలిగొండ జూన్ 13 ప్రజా గొంతుక ప్రతినిధి**

వలిగొండ మండలంలోని కేర్చ్ పల్లి. గ్రామంలో. గుణగంటి బాలరాజు రైతు నుండి సర్వేనెంబర్ 739 నెంబర్ నుండి ప్రభుత్వ నక్షబాట ఉండగా దానిని గుణగంటి బాలరాజు అక్రమంగా కబ్జా చేసుకుని అవతలి భాగముకు పోవలసిన దళిత రైతులను పోకుండా ఇబ్బంది పెడుతుండడం పట్ల వారు శుక్రవారం స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి. వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ స్థానిక తహసిల్దార్ వెంటనే విచారణ జరిపి ప్రభుత్వం నక్ష బాటను యధావిధిగా కొనసాగించాలని అలాగే దారికి ఇరువైపులా హద్దులు నాటాలని వారు తహసిల్దార్ కు విజ్ఞప్తి చేశారు వారు ఈ కార్యక్రమంలో జంగారెడ్డి లక్ష్మారెడ్డి అంజయ్య. స్వామి నరసింహ. తదితరులు పాల్గొన్నారు

## చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు





ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి

ఎస్బి పల్లి,సిద్ధాపూర్ గ్రామాలలో ప్రభుత్వ

పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్, పుస్తకాలు,అందజేత

ప్రజా గొంతుక /జూన్ 14/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

విద్యార్థులు కష్టపడి చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు.కొత్తూరు మండలంలోని ఎస్బి పల్లి, సిద్ధాపూర్ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ యూనిఫార్మ్స్,పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని ఇందులో భాగంగా నాణ్యమైన విద్యను మంచి సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాల మెరుగుపరుస్తూ ముందుకు వెళుతున్నారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్,రవి నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎల్లారం శేఖర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ పాషా, దశరథ్ నాయక్,వార్డ్ సభ్యులు నరేందర్ రెడ్డి, కృష్ణయ్య,బాల్రాజ్,సుధాకర్ రెడ్డి,శ్రీశైలం,మన్నె దేవేందర్, వజ్ర లింగం,ఎమ్మె ప్రవీణ్, లక్ష్మారెడ్డి,అంబటి శ్రీశైలం, నరసింహారెడ్డి,జయేందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి,దయానంద రెడ్డి,సుభాష్ రెడ్డి,శంకర్ నాయక్,రాజు నాయక్, మల్కారం నరేందర్,దయ్యాల మల్లేష్,బోకుల రాజు,పసుల శ్రీశైలం,దయ్యాల పాండు,ఎలుగని రాములు, పంచాయతీ సెక్రెటరీ ఎండి గౌస్,ప్రధానోపాధ్యాయుడు జగదీశ్వర్ రెడ్డి,హెచ్ఎం లు రఘుపాల్,రజిత,శంకరమ్మ సరిత,లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తా జనార్దన్ కి నివాళి



-రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం

నేలకొండపల్లి పట్టణంలో అనారోగ్యంతో మరణించిన స్వాతంత్ర్య సమరయోధులు, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కోత్తా జనార్ధన్ భౌతిక దేహానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పూల మాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.. ఆయనతోపాటు పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు దోసపాటి శేఖర్ రేగురి హనుమంతరావు మంకెన వాసు కడియాల నరేష్ గుగులోత్ మోహన్ మామిడి వెంకన్న రాయపూడి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలల చదువు .. రేపటి భవితకు వెలుగు!!



సర్కార్ బడిలో చదువులు మీ పిల్లల జీవితంలో వెలుగులు!

కేశంపేట జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

ప్రజా గొంతుక /షాద్ నగర్



కేశంపేట్ మండలంలోని పాపిరెడ్డి గూడ గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఏంఈఓ మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జడ్పిటిసి విశాల. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో, ఎంపీఓ, హై స్కూల్ హెచ్ఎం, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, సిబ్బంది, చిన్నారులు, విద్యార్థులు, సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు విద్యార్థులకు క్రమశిక్షణ చాలా అవసరం



**పెద్దయెల్కిచర్ల కు నూతన జి హెచ్ ఎమ్ గా వచ్చిన వెంకట్ రెడ్డికి స్వాగతం పలికిన మాజీ సర్పంచ్ కమ్మరి భూపాలాచారి**

ప్రజా గొంతుక /జూన్ 14(రంగా రెడ్డి జిల్లా బ్యూరో

జిల్లేడు చౌదరి గూడెం మండల పరిధిలోని పెద్దయెల్కిచర్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నూతనంగా విచ్చేసిన జి హెచ్ ఎమ్ వెంకట్ రెడ్డికి గ్రామస్తులతో ఉపాధ్యాయులతో కలిసి స్వాగతం తెలిపి ఘనంగా మాజీ సర్పంచ్ కమ్మరి భూపాలాచారి సన్మానించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులు ఉంటారని వారిలోని ప్రతిభను వెలుగులోకి తేవాల్సిన బాధ్యత గురువుల పైనే ఉంటుందనివారిని ఉత్తమ విద్యార్థులు గా తీర్చిదిద్దే బాధ్యత గురువుల పైనే ఉంటుందనికానీ దీనికి తల్లిదండ్రుల సంపూర్ణ సహకారం అవసరం అని అన్నారుపిల్లలకు విలువలతో కూడిన విద్యను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు

కార్యక్రమంలో ప్రాతమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయులు రూపారాని,శంకర్,పద్మ,మాజీ చైర్మన్ చెనగళ్ల కృష్ణయ్య, రావుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్రాబాద్ మండల కేంద్రంలో మిషన్ భగీరథ నల్ల కలెక్షన్ పై సర్వే



**- అమ్రాబాద్ పంచాయతి సెక్రటరీ పి. మల్లేష్**

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

అమ్రాబాద్ మండల కేంద్రంలోని మిషన్ భగీరథ నల్ల పనులను అమ్రాబాద్ పంచాయతి సెక్రటరీ పి.మల్లేష్ పరిశీలించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ నల్ల కలెక్షన్లు ఉన్నాయా లేదా అని ఆయన ఆరా తీశారు. నల్లాల ద్వారా త్రాగునీటి సరఫరా విధానాన్ని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వెంకటయ్య,సెక్రటరీ దేసు, గ్రామ పంచాయతీ వెంకటయ్య,ఇస్కక్, ఆయూబ్ తదితరులు పాల్గొన్నారు.



## కిడ్నీ సమస్య బాధితునికి 2 లక్షల 50 వేల ఎల్వోసి అందజేత




ప్రజా గొంతుక ప్రతినిధి/నర్మెట్ట:

నర్మెట్ట మండలం అమ్మాపూర్ గ్రామానికి చెందిన ఇర్రి కమలాకర్ రెడ్డి కుమారుడు అజిత్ రెడ్డి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా వైద్యానికి పెద్దమొత్తములో డబ్బులు అవసరం పడగా మధ్యతరగతి కుటుంబం కావడంతో స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే దేవాదాయ మరియు అటవీశాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకురాగా వారు వెంటనే స్పందించి రెండు లక్షల యాభై వేల రూపాయల(రూ.2,50,000/-) ఏల్వోసి ని మంజూరు చేయించారు.అట్టి ఎల్వోసి మంజూరు పత్రాన్ని భాదితుడు అజిత్ రెడ్డికి నాగపురికిరణ్ కుమార్ అందజేశారు.బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఎల్వోసి ని మంజూరు చేయించిన మంత్రి కొండా సురేఖ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు,చొరవ చూపిన నాగపురి కిరణ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు.

# భాష పండితుల రెండు దశాబ్దాల కోరిక  నెరవేరిన రోజు

**రాష్ట్ర ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు విజయకుమార్**

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉపాధ్యాయ పదోన్నతుల్లో భాషా పండితులు,పీఈటీల పదోన్నతులకు పూర్తి స్థాయిలో అడ్డంకులు తొలగిపోయాయని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భాషా పండితుల 20 ఏళ్ల కల సహకారానికి సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకమని నాగర్ కర్నూల్ జిల్లా రాష్ట్రీయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు విజయకుమార్ అన్నారు.

శుక్రవారం న్యూఢిల్లీ సుప్రీంకోర్టులో ఎస్జీటీలు వేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు పండితులు,పీఈటీలకు అనుకూలంగా ఇచ్చిన డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ ఎస్జీటీల పిటిషన్ను డిస్మిస్ చేసిందని విజయ్ కుమార్ తెలిపారు.

రాష్ట్ర ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం సుప్రీంకోర్టులో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విజయకుమార్, శ్రీనివాసులు పాల్గొని సుప్రీంకోర్టు తీర్పును హర్షణ వ్యక్తం చేశారు. నేటి సుప్రీంకోర్టు తీర్పుతో భాషా పండితుల రెండు దశాబ్దాల కల నెరవేరిన రోజు అని ఆయన చెప్పారు. భాషాపండితుల పోస్టుల అప్డేడేషన్ కొరకు గత ప్రభుత్వం ఇచ్చిన సర్వీసురూల్స్ జి.ఓలపై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దుచేస్తూ భాషాపండితులకు అనుకూలంగా డివిజన్ బెంచ్ తీర్పును వెలువరించడం. జరిగింది. ఈ కేసుపై ఎస్.జిటీలు సూప్రీంకోర్టు వేరేషన్ బెంచ్లో కేసు దాఖలు చేయగా శుక్రవారం సుప్రీంకోర్టు కేసును డిస్మిస్ చేసి భాషాపండితులకు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సమర్ధించింది. భాషాపండితుల పక్షాన సీనియర్ కౌన్సిల్ సురేందర్ రావు, మాదిరాజు శ్రీనివాసరావు వాదించడం జరిగింది. దశాబ్దాలుగా భాషాపండితులకు రావలసిన న్యాయమైన పదోన్నతులను కూడా రాకుండా అడ్డుకుంటూ వారికి కేటాయించాల్సిన పోస్టులను కూడా కేటాయించనీయకుండా పదోన్నతుల్లో వెనక్కి నెట్టడం దశాబ్దాలుగా జరుగుతున్నది. దీనిపై ఆర్ యుపిపిటిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సి. జగదేశ్ గత ప్రభుత్వానికి విన్నవించి సర్వీసు రూల్స్ ను మార్పించి నూతన జి ఓలు 2,3, 9,10 జి. ఓలను సాధించుకున్నారు. ఆ తరువాత ఎస్. జి.టి ఉపాధ్యాయులు కోర్టును ఆశ్రయించగా సింగిటి బెంచ్ ఉమ్మడిగా పోస్టులను పంచుకోవాలని తీర్పునివ్వగా దాని ప్రకారం మొత్తంగా తెలుగు, హిందీ, ఉర్దూ పోస్టులలో సింహభాగం ఎస్జీటిలోకే చెందుతూ పండితుల నోళ్ళలో మట్టికొట్టనున్న విషయాన్ని గ్రహించి వ్యయప్రయాసలకోర్చి సర్వీసు రూల్పై విశేష అవగాహన గల, న్యాయకోవిదులు, సీనియర్



కౌన్సిల్ మెంబర్ శ్రీ సురేందర్ రావుని సంప్రదించి వారి సహకారంతో ఆర్యసిసిడిఎస్ న్యాయసలహాదారు. మాదిరాజు శ్రీనివాసరావు నేతృత్వంలో కోర్టులో కేసులను డబ్ల్యూఏ /1004/2023, డబ్ల్యూఏ 1017/2023 ఫైల్ చేయించడం జరిగింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును దిద్దుచేస్తూ డివిజన్ బెంచ్ ఆ రోజు భాషాపండితుల కొరకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన జి.ఓలు చెల్లుబాటు అవుతాయని గ్రేడేషన్ పోస్టులతో పాటు ప్రమోషన్ పోస్టులలో కేవలం భాషాపండితులనే పరిగణించాలని, భాషేతర పోస్టులను ఎస్.జి.టిలతో నిలపాలని పండిత పోస్టులలో ఎస్జీలకు అవకాశం ఇవ్వాల్సిన అవసరమే లేదని చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. ప్రస్తుత ప్రభుత్వం ఈ షెడ్యూలనే పండితుల అన్ ఇనేషన్ పూర్తి వేయాలని అధికారులను ఆదేశించింది. శుక్రవారం ఢిల్లీ సుప్రీంకోర్టులో నాగర్ కర్నూల్ జిల్లా రాష్ట్ర ఉపాధ్యాయ పండిత పరిషత్తు అధ్యక్ష కార్యదర్శి విజయ్ కుమార్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరం విజయవంతం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా చర్ల ప్రభుత్వ ఆస్పత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో 60 మంది రక్తదానం చేశారని తెలిపారు.ఈ శిబిరం లో చర్ల ఎస్ ఐ సూరి,ఎస్ ఐ నర్సిరెడ్డి,కానిస్టేబుల్ రవీంద్ , మీకోసం మేమున్నం టీం సభ్యులు,చర్ల యూత్ ,విలేకరులు రక్తదానం చేశారు.అలాగే మహిళలు కూడా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు.ఈ రక్తదాన శిబిరాన్ని ఉద్దేశించి డాక్టర్ సాయి వర్ధన్, సి ఐ రాజు వర్మ , రైతు క్లబ్ ఛైర్మెన్ కొత్తపల్లి ఆంజనేయులు, లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన మథర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు..

ట్రస్టు వ్యవస్థాపకులు కొప్పుల మురళి మాట్లాడుతూ తల సేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలు 21 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించుకోవాల్సిన పరిస్థితి ఉందని అన్నారు.

ప్రతి రోజూ సకాలంలో రక్తం సరియైన సమయంలో అందక చనిపోతున్నవారు ఎందరో. అత్యవసర చికిత్సలు, క్లిష్టమైన ప్రసవాల సమయంలో రక్తం ఎంతో అవసరమవుతుంది.రక్తదాతలు ముందుకొస్తే ఎన్నో ప్రాణాలను కాపడవచ్చు అని అన్నారు.

వేసవి కావడంతో బ్లడ్ బ్యాంక్ లలో రక్త కొరత తీవ్రంగా ఉందని తెలిపారు.అడగానే స్పందించి అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా రక్తదానం చేసినా ప్రతీ ఒక్కరికీ మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చర్ల ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ సాయి వర్ధన్, లయన్ నీలి ప్రకాష్ ,రైతు క్లబ్ ఛైర్మెన్ కొత్తపల్లి.రామాంజనేయులు , రాము,కురుకుందాల,జితేంద్ర కుమార్, సామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.








# డ్రైనేజీ నిర్మాణానికి నిదులు మంజూరి చేయాలని ప్రజా భవన్ లో

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, నేలపట్ల ఎంపిటిసి పరిధిలోని నేలపట్ల గ్రామంలో సుమారు 2300 జనాభా ఉన్నది,సుమారు 500 గడప ఉన్నది. గ్రామం నుండి చిన్న చిన్న డ్రైనేజీల ద్వారా మురుగు నీరు అంతా గ్రామం వెలుపలికి చిందర వందరగా వెలిపోతుంది.అట్టి మురుగు నీటిని గ్రామంలోని కత్తుల రామచంద్రం ఇంటి నుండి ఎస్సీ హాస్టల్ వరకు కొంత మేరకు చిన్న చిన్న కాల్వల ద్వారా మురుగు నీటిని హాస్టల్ వద్ద వదిలివేయడం జరిగింది.అలా సగం గ్రామం మాత్రమే మురుగు నీరు ఈ డ్రైనేజీ గుండా బయటికి పోతుంది. ఇట్టి డ్రైనేజీ నీరు కూడా డ్రైనేజీ మధ్యలో కొంత సాంకేతిక లోపం కారణంగా మురుగు నీరు మోటార్ ద్వారా ఎత్తి పోస్తే తప్ప సాఫీగా పోవడానికి అవకాశం లేదు. ఇది ఇంజనీరింగ్ వాళ్ళ లోపంతో కొంత నష్టం జరుగుతుంది. ఎత్తి పోయడానికి మా యొక్క గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రతి రోజు సుమారు 4గంటలు సమయం వృధా చేయాల్సిన పరిస్థితి వస్తుంది.ఏదైనా కారణం చేత ఆ మోటార్ ఎత్తి పోయకపోతే అట్టి మురుగు నీరు తిరిగి ఆయా ఎండ్లలోకి వెనక్కి వెళ్తుంది.ఒకవేళ ఆ నీరు డ్రైనేజీ గుండా వెళ్ళి ఎస్సీ హాస్టల్ గుండా బయటికి వెళితే అక్కడ నుండి మా నెలపట్ల గ్రామ రైతుల 150ఎకరాల పొలాల గుండా పారడం వల్ల వ్యవసాయ పొలాలు మునిగిపోయి,దిగబడి వరిపొలాలలు మొత్తం చచ్చు

బడి పోతున్నాయి. ఇట్టి విషయమై చాలా సందర్భములో అధికారుల దృష్టికి తీసుకువచ్చిన బడ్జెట్లే లేదని చెప్పడంతో కాలం వెళ్లిపోతుంది.కాబట్టి గ్రామం నుండి వచ్చిన మొత్తం మురుగు




నీటిని పెద్ద పైపులైన్ ద్వారా ఒకే దగ్గరికి కేంద్రీకరించి పంపడం వల్ల గ్రామ మురుగు నీరు పోవడానికి మంచి అవకాశమున్నది.అది కత్తుల రామచంద్రం ఇంటి నుండి ఎస్సీ హాస్టల్ మీదుగా గోకారం చెరువు వరకు సుమారు 2000 మీటర్ల అతిపెద్ద డ్రైనేజీ ఏర్పాటు చేస్తే ఈ పెద్ద సమస్య తిరుగుతుంది.ఈ సమస్య పై మా గ్రామం ఏర్పాటైన దగ్గరి నుండి ఎంతోమంది సర్పంచ్ లు,ఎంపీటీసీలు ప్రయత్నం చేసినా ఈ డ్రైనేజీ నిర్మాణం చేపట్టలేకపోయారు.కాబట్టి ఇట్టి డ్రైనేజీ నిర్మాణానికి కావాల్సిన నిధులు మంజూరు చేయించి పనులు చేయించలిసినదిగా రెండు చేతులు జోడించి మా నేలపట్ల గ్రామ ప్రజల తరఫున వేడుకున్నారు.

## కార్పొరేట్ పాఠశాలలో వర్కింగ్

# జర్నలిస్టులదరికీ  ఉచిత విద్యను అందజేయాలి డి. అశోక్

**జిల్లా అధ్యక్షులు టి జే యు**

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జూన్ 14

సంగారెడ్డి జిల్లాలో కార్పొరేట్ పాఠశాలల్లో 2024-25 గాను వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఉచిత విద్య ను అందివ్వాలని డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ డిఈఓ కు లెటర్ ఇవ్వడం జరిగింది. ఆయన వెంటనే స్పందించి సర్క్యులర్ ను జారీ చేసిన అనంతరం, సర్క్యులర్ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి ఆదేశానుసారం, జర్నలిస్టుల సమస్యల కోసం నిరంతరము ముందుండి, సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ సంగారెడ్డి జిల్లా కమిటి ముందుంటుందన్నారు. కావున యూనియన్ సభ్యులందరూ తమ తమ పిల్లల ను కార్పొరేట్ స్కూల్లో చదివిన వారికి ఆ ప్రిన్సిపల్ లకు ఈ సర్క్యులర్ కాపీని ఇచ్చి సద్వినియోగించుకోగలరని తెలియజేస్తూము. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మహిపాల్ రెడ్డి, కార్యదర్శి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు



# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి...







- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- పాఠశాలలోని గ్రంథాలయానికి 10 వేల రూపాయల విరాళం ప్రకటన

ప్రజా గొంతుక పెద్దపల్లి :

ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని, ప్రజలంతా తమ పిల్లలను నమ్మకంతో ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కోరారు.

శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లిలోని అమర్ నగర్ మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ లు పంపిణీ చేశారు.

పాఠశాలకు విచ్చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యేకు ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. పాఠశాలను ఆసాంతం పరిశీలించిన ఎమ్మెల్యే అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా చేపట్టిన పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.

పాఠశాలలో నిర్మించిన రీడింగ్ కార్నర్ రూమ్ ను, తరగతి గదులలో ఏర్పాటు చేసిన ఐవిపి ప్యానెల్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,,జూన్ 6 నుంచి జూన్ 19 వరకు ప్రభుత్వం నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని మన పెద్దపల్లి జిల్లాలో విజయవంతం చేసేందుకు ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు.

ప్రతి పిల్లవాడు పాఠశాలల్లో నమోదు అయ్యే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకుంటున్నారని, గతంలో నిర్వీర్యమైన ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తమ ప్రభుత్వం 1100 కోట్ల ఖర్చుచేసి పునరుద్ధరించి, ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన అన్ని వసతులు విద్యార్థులకు కల్పించామని అన్నారు.

ప్రస్తుతం మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో 150 మంది విద్యార్థులు చదువుతున్నారని, వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్య రెట్టింపు కావాలని, అనవసరంగా ప్రజలు తమ పిల్లలను ప్రైవేటు బడులకు పంపి డబ్బు వృధా చేసుకోవద్దని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

పాఠశాలలో వచ్చే చిన్న, చిన్న సమస్యలను వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని ఆ సమస్యల సత్వర పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. పాఠశాలలో ఉన్న గ్రంథాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గ్రంథాలయంలో మంచి పుస్తకాలు కొనుగోలు చేసి విద్యార్థుల కోసం అందించేందుకు పదివేల రూపాయలను సొంత నిధుల నుంచి విరాళం ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే పాఠశాలలోని విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. పాఠశాలలో కొత్తగా చేరిన పిల్లలచే అక్షరాభ్యాసం ఎమ్మెల్యే చేయించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రెడ్డి డి.మాధవి, మండల విద్యాశాఖ అధికారి సురేందర్, ప్రధానోపాధ్యాయులు మంజులత, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్, పంచాయతీ సెక్రెటరీ, ఎంపిఓ ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ పట్టణ సమగ్ర అభివృద్ధి సమీక్షా సమావేశం



/చౌటుప్పల్ పట్టణం లో పర్యటించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల పురపాలక సంఘం సమగ్ర అభివృద్ధి సమీక్షలో భాగంగా శుక్రవారం నాడు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు తో కలిసి పలు వార్డులను సందర్శించి పర్యటించారు.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనకు ఏటువంటి బాధ్యతలను అప్పుజెప్పిన నాయకుల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలియజేశారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ని రెండు లక్షల మెజార్టీతో గెలిపించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీలో వర్షాకాల నేపథ్యంలో చెరువు కట్టను సందర్శించి పలు వార్డు లో అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్లు ,అండర్లైన్ డ్రైనేజీ పనులు త్వరగా పూర్తి చేయాలని పలు శాఖల అధికారులతో చర్చించారు. లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసి , మున్సిపాలిటీ వ్యాప్తంగా నాళాలపై ఎటువంటి నిర్మాణాలు చేపట్టిన వారం రోజుల్లోనే తీసివేసి

డ్రైనేజీ వాటర్ పోయేటట్టు చేయాలని అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఎంపిపి తాడూరి వెంకట్ రెడ్డి,పట్టణ మరియు

మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## చెట్టుకు ఉరేసుకునీ విద్యార్థి ఆత్మహత్య



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

లింగాల మండలం నల్లమల్ల లోతట్టు ప్రాంతంలోని రాంపూర్‌పెంటకు చెందిన చిగుర్ల రాముడు (19) అనే చెంచు విద్యార్థి తెల్లావారితే పాఠశాలకు రావాలి.కానీ, అంతలోనే అతడు అడవిలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జిల్లాలో సంచలనంగా మారింది. ఉన్నట్టుండి ఆ విద్యార్థి ఉన్నట్టుండి అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర అందోళ వ్యక్తం చేస్తున్నారు.ఖ

## చెట్టుకు ఉరేసుకునీ విద్యార్థి ఆత్మహత్య



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

లింగాల మండలం నల్లమల్ల లోతట్టు ప్రాంతంలోని రాంపూర్‌పెంటకు చెందిన చిగుర్ల రాముడు (19) అనే చెంచు విద్యార్థి తెల్లావారితే పాఠశాలకు రావాలి.కానీ, అంతలోనే అతడు అడవిలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జిల్లాలో సంచలనంగా మారింది. ఉన్నట్టుండి ఆ విద్యార్థి ఉన్నట్టుండి అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర అందోళ వ్యక్తం చేస్తున్నారు.

## నేలకొండపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ స్థల: టెండర్ని వెంటనే ఉపసంహరించుకోవాలి..

ఐ ఎఫ్ టి యు పాలేరు ఏరియా
కార్యదర్శి పగిడికత్తుల రామదాస్.డిమాండ్

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం:

ఈరోజు నేలకొండపల్లి మండల కేంద్రంలో ఐఎఫ్టియు పాలేరు ఏరియా కమిటీ కార్యదర్శి పగిడికత్తుల రామదాసు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నేలకొండపల్లి మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ స్థలాన్ని నేలకొండపల్లి గ్రామానికి చెందిన అక్కినేని గోపాల కృష్ణయ్య రైతు ఈ ప్రాంత ప్రజలకు సౌకర్యార్థం రెండు ఎకరాల స్థలాన్ని ఆర్టీసీ బస్టాండ్ కు ఉచితంగా ఇచ్చినారు. కానీ గత పాలకులు దీనికి విరుద్ధంగా కుక్కని చంపాలి అంటే పిచ్చిదాని ముద్ర వేయాలి అన్నట్లుగా గత పాలకులు ఆర్టీసీ నష్టాల్లో ఉందని చెప్పి ఆర్టీసీ స్థలాన్ని ఫంక్షనల్ పేరుతో ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడం దుర్మార్గమన్నారు. అందువలన ఈ ప్రాంత ప్రజలకు నిలవ నీడ లేకుండా ఉన్న బస్టాండ్ నడిపించకుండా ప్రజలు అడ్డగోలుగా నడిరోడ్డున పడేసినారు, అంతేకాకుండా రోడ్ల వెంట బస్సుల కోసం నిలుచున్న ప్రయాణికులకు ఎండకు వానకు తడిసి, రోడ్లు అటు ఇటు దాటుతున్న క్రమంలో అనేక మంది ప్రయాణికులు ప్రమాదాల బారినపడి ప్రాణాలు పోగొట్టుకున్న పరిస్థితి ఉంది, గాయాలు పాలై కాళ్లు చేతులు కోల్పోయినటువంటి వారు ఉన్నారు, అసలే ఇప్పుడు కాలేజీలు స్కూల్లో ఇతర ప్రయాణికులు మహిళలకు నిలవ నీడ లేక రక్షణ సౌకర్యాలు లేక తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉన్నారు. కావునా ఇప్పటికైనా పాలేరు నియోజకవర్గం నుంచి గెలిచిన రెవెన్యూ మంత్రివార్యులు



పొంగులేటి శీనన్న కల్పించుకుని బస్టాండ్ స్థలాన్ని మళ్లీ ఆర్టీసీ అధికారులు టెండర్లు కోరడాన్ని నిలిపివేయాలని కోరుచున్నాము, వెంటనే ఆర్టీసీ అధికారులు టెండర్లు ఉపసంహరించుకొని ఫంక్షనల్ స్థలాన్ని ప్రజలకు అంకితం చేసి బస్టాండ్ పునరుద్ధకరించాలని కోరినారు లేకపోతె ఈ ప్రాంత ప్రజలతో కలిసి పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

## ప్రతిరోజూ ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే





ప్రజా గొంతుక జూన్ 14 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

దమ్మపేట మండలంలో గండుగులపల్లి గ్రామంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రతిరోజూ ప్రజాపాలన కార్యక్రమంలోనియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి పలుసమస్యలతో వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తూ సత్వరమే సమస్యల పరిష్కారంకొరకుసంబంధిత శాఖల అధికారులతో మాట్లాడుతూ,త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు ఇస్తూ వీటితో పాటు,పలు అనారోగ్య సమస్యలు,పిల్లల చదువుల నిమిత్తం వచ్చిన వారందరి సమస్యలు విని పరిష్కారం చూపిస్తున్న అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.

## సామూహిక అక్షరాబ్యాసం



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం

పీరంపల్లి గ్రామంలో అంగన్వాడీ, ప్రాథమిక పాఠశాలలో చిన్నారి బాల బాలబాలికలకు గ్రామ పెద్దల సమక్షంలో ఉపాధ్యాయులు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు మానస శశివర్ధన్ తమ సొంత డబ్బులతో పిల్లలకు పలకలు మరియు నోట్ బుక్స్ డొనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నక్క నరసింహులు, చింతకాయల వెంకటయ్య, పడమటి పెంటయ్య,వడ్ల నరసింహులు,నంచర్ల మొగులయ్య, బిచ్చపు సత్తయ్య,కమ్మరి రమేష్, చింతకాయల నరసింహులు,ఎర్రం శ్రీనివాస్, జీడి ఆంజనేయులు, జంబు వెంకట రాములు, బొల్ల శ్రీశైలం, బైరం హనుమంతు, చింతకాయల బాలు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతకాయల జంగయ్య మరియు యువకులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు ఎంపిక పోటీలు నిర్వహణ...

- జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి అక్కపాక సురేష్

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

తెలంగాణలో ఉన్న హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ మూడు క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు ఎంపిక పోటీలు నిర్వహించ నున్నట్లు జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి అక్కపాక సురేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

4వ తరగతి చదివే బాల, బాలికలకు ఎంపిక పోటీలు నిర్వహిస్తామని, పాల్గొనే విద్యార్థులు సెప్టెంబర్ 1- 2015 నుంచి ఆగస్టు 31- 2016 మధ్య జన్మించి ఉండాలని, మండల స్థాయి క్రీడా పోటీలు జూన్ 21 నుంచి 25 తేదీల మధ్య, జిల్లా స్థాయి క్రీడా పోటీలు జూన్ 30 లోపు నిర్వహిస్తామని అన్నారు. జిల్లా స్థాయిలో ఎంపిక అయినటువంటి విద్యార్థినీ, విద్యార్థులకు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు జులై 7 నుంచి జూలై 8 వరకు హకీంపేటలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్రీడా పాఠశాలలో ప్రవేశాల కొరకు క్రీడా పోటీలలో పాల్గొనే విద్యార్థులు ఆధార్ కార్డు జిరాక్స్, బోనఫైడ్ (4వ తరగతి), మూడవ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్, పుట్టిన తేదీ, కులం ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మానవత్వాన్ని చాటిన ఏకే ఫౌండేషన్ టీమ్ సభ్యులు



ప్రజా గొంతుక ప్రతినిధి// షేర్ షాకీర్//
నల్గొండ జిల్లా //నాగార్జునసాగర్ నియోజకవర్గం//

నల్లగొండ జిల్లానాగార్జునసాగర్ నియోజకవర్గం

తిరుమలగిరి సాగర్ మండలం శిల్గాపూరం గ్రామానికి చెందిన గుండెబోయిన వెంకులు ముదిరాజ్ ఇటీవలే అనారోగ్యం కారణంగా మృతిచెందినారు వారి దశదిన కార్యక్రమానికి బియ్యం అందజేసి వారి కుటుంబానికి ధైర్యాన్నీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏకే ఫౌండేషన్ ద్వారా సాగర్ నియోజకవర్గం లో ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ అపద ఉన్నవారికి తన వంతు సహాయాసహకారాలు అందిస్తున్న ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ సేవలను గ్రామ ప్రజలు అభినందించారు

ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మరియు గ్రామ పెద్దలు కమ్మంపాటి శ్రీను, కట్టెబోయిన అంజయ్య, కమ్మంపాటి వేణుగోపాల్, కొత్తపల్లి ప్రసాద్ ముదిరాజ్, వల్లందాస్ సైదులు గౌడ్, కొర్రపిడత మల్లయ్య యాదవ్,కమ్మంపాటి యల్లయ్య,ఉపేందర్, వల్లందాస్ శ్రావణ్ గౌడ్, బొమ్మపాల జనార్ధన్, చిలుకల రామంజీ యాదవ్, బొడ్డుపల్లి చింటూ, మన్నెం కోటి తదితరులు పాల్గొన్నారు

## నిరుద్యోగ యువతీ, యువకులు మెగా జాబ్ మేళాను సద్వి నియోగం చేసుకోవాలి:: రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణా భివృద్ధి శాఖ మంత్రి వర్యులు సీతక్క

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.



ములుగు జూన్ 14:గ్రామీణ ప్రాంతాలలో ఉండే నిరుద్యోగ యువతీ, యువకులు ఈ నెల 19న ఉదయం 9 గంటల నుండి, సాయంత్రం 5 గంటల వరకు ములుగు మండలం లోని, ఇంచేర్ల గ్రామములో ఎంఆర్ గార్డెన్ లో 58 కంపెనీలు విప్రో, ముథ్ డ్ గ్రూప్స్,అపోలో ఫార్మసీ,వరుణ్ మోటార్స్,నెక్సా మోటార్స్, ఆక్సస్ బ్యాంక్, వెట్రో సాఫ్టెక్ సొల్యూషన్, మేడ్ ప్లస్, ఎగ్జిట్ ఐ సొల్యూషన్,సేవన్ టెక్ ఐటి సొల్యూషన్,శ్రీ చైతన్య విద్య సంస్థలు వంటి, 58 కంపెనీలు మెగా జాబ్ మేళాలో పాల్గొంటాయి. విద్యార్హతలు 7వ తరగతి నుండి డిగ్రీ తో పాటు వృత్తి, విద్య కోర్సులు చేసిన వారికి వారి,వారి విద్య అర్హత ను బట్టి ఇంటర్వ్యూ నిర్వహించి వెంటనే ఉద్యోగాల్లో చేర్చుకోవడం జరుగుతుందని, కావున ములుగు జిల్లాలోనీ నిరుద్యోగ యువతీ, యువ కులు సద్వినియోగం చేసుకో వాలని యువతి, యువకులకు పిలుపు నిచ్చిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణా భివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క తెలిపారు.

# పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...

**- సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్**

**ప్రజా గొంతుక పెద్దపల్లి :**



పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

శుక్రవారం సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, మెదక్, సిద్దిపేట జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన కంటే ముందు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 1.38 లక్షల పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి మరోసారి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, తహసిల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారి, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు.

సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టి పరిష్కరించా లని అన్నారు. మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలని, అధికంగా పెండింగ్ ఉన్న మండలాలకు అవసరమైన అదనపు సిబ్బందిని కేటాయించాలని ఆయన సూచించారు.

ధరణి వెబ్ సైట్ సంబంధించి జిఎల్ ఎం, టిఎం 33 దరఖాస్తులలో డిజిటల్ సంతకాల ప్రక్రియ మార్పులు చేస్తున్నామని, కొన్ని సమస్యలు తహసిల్దార్ స్థాయిలో, మరికొన్ని సమస్యలు రెవెన్యూ డివిజన్ అధికారి, మరికొన్ని సమస్యలు కలెక్టర్ స్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నా మని అన్నారు.

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర స్థాయిలో ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే భూ సంబంధిత సమస్యలను సైతం కలెక్టర్లకు బదిలీ చేయడం జరుగుతుందని, వీటిని అత్యంత ప్రాధాన్యతతో సత్వర పరిష్కారం జరిగేలా చూడాలని సిసిఎల్ఏ కమీషనర్ పేర్కొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపు ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుందని, దీని కోసం జిల్లాలో భూముల మార్కెట్ విలువ, ప్రస్తుత రిజిస్ట్రేషన్ విలువ వివరాలతో కూడిన నివేదికను అందించాలని, మార్కెట్ విలువ నమోదులో ఎక్కడా స్థానికంగా ఎటువంటి వివాదాలు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటుకు అనువైన భవనం లేదా భూమి కేటాయించి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు.

సీసీఎల్ఏ నుంచి జిల్లా కలెక్టర్లకు రిటర్న్ వచ్చిన దరఖాస్తులలో అధికంగా ఆర్.ఎస్.ఆర్ దరఖాస్తులు, సంబంధిత ఆధారిత డాక్యుమెంట్లు జత చేయని దరఖాస్తులు ఉంటాయని అన్నారు. ఆర్ఎస్ఆర్ దరఖాస్తులలో తప్పుడు ఎంట్రీ జరిగిందా ధ్రువీకరించి, తప్పుడు ఎంట్రీని తొలగించి , ఆర్ఎస్ఆర్ సవరణకు రిపోర్టుతో సహా దరఖాస్తులు పంపాలని కలెక్టర్లకు సీసీఎల్ ఏ కమీషనర్ సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారుల,తహసిల్దార్ల స్థాయిలలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి వచ్చే గురువారం నాటికి పరిష్కరిస్తామని అన్నారు.

పెద్దపల్లి, సుల్తానాబాద్, ధర్మారం మండలాలలో అధికంగా ధరణి దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నందున ఆ మండలాలకు అవసరమైన అదనపు బృందాలను కేటాయించి దరఖాస్తులు వేగవంతంగా పరిష్కారం అయ్యేలా చూస్తామని అన్నారు.

పెద్దపల్లి జిల్లాలో రామగుండంలో సబ్ రిజిస్టర్ కార్యాలయ ఏర్పాటుకు భవనం గుర్తించామని, అదేవిధంగా పెద్దపల్లిలో సబ్ రిజిస్టర్ కార్యాలయ ఏర్పాటుకు అందుబాటులో ఉన్న పంచాయతీ భవనాన్ని కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లాకలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, ప్రతి మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్ ధరణి దరఖాస్తులను స్కానింగ్ చేసేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధం చేసుకోవాలని, మండలం లో పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించేందుకు రోజువారి లక్ష్యాలను కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

రాబోయే గురువారం నాటికి ఎట్టి పరిస్థితుల్లో జిల్లాలో పెండింగ్ ధరణి దరఖాస్తులు ఉండవద్దని, ధరణి దరఖాస్తులను తిరస్కరిస్తున్న నేపథ్యంలో కారణాలు, సంబంధిత ఆధారిత డాక్యుమెంట్లు స్పష్టంగా అప్ లోడ్ చేయాలని, ఇది ప్రజలకు బహిర్గతం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమా నాయక్, తహసిల్దార్ లు, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలి

**సీ సి ఎల్ ఏ కమిషనర్ నవీన్ మిట్టల్**

ప్రజాగొంతుక న్యూస్ జూన్ 14, మేడ్చల్ జిల్లా.



ధరణి మాడ్యూ ల్స్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను ప్రాధాన్యత పరంగా అన్ని స్థాయిలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని సీ సి ఎల్ ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ కలెక్టర్లకు ఆదేశించారు. శుక్రవారం రోజున వి.సి మీటింగ్ హాల్లో సి సి ఎల్ ఏ కార్యాలయం నుండి సీసీఎల్ఏ కమిషనర్ వి. సి నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, ఆర్డీవోలు, మండల తహసీల్దార్ లు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఘాట్ కేసర్, మూడు చింతలపల్లి, గండి మైసమ్మ, కీసర, షామీర్ పెట్, మేడ్చల్ మండలంలోని ధరణి మాడ్యూల్స్ లో పెండింగ్ ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కమిషనర్ కలెక్టరుకు ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను కూడా వెంటనే పరిష్కరించాలని తెలిపారు. కార్యాలయ స్థాయిలో పరిశీలన చేసి వాటిని క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించాలన్నారు. జిల్లా లో తహసీల్దార్, ఆర్ డి ఓ, అదనపు కలెక్టర్ అన్ని స్థాయిలో ప్రాధాన్యత పరంగా దరఖాస్తులను ప్రతిరోజు మానిటర్ చేస్తూ డిస్పో జ ల్ చేయాలన్నారు. అనంతరం ఆర్ డి ఓ, తహసీల్దార్ తో కలెక్టర్ మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న ధరణి, ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పూర్తి చేయాలని మండల తహసీల్దార్ లకు ఆదేశించారు. డబల్ డిజిటల్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను కూడా పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జీరో విద్యుత్ ప్రమాదాల లక్ష్యంగా చర్యలు...

– విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి.సుదర్శన్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పెద్దపల్లి సర్కిల్ పరిధిలో జీరో విద్యుత్ ప్రమాదాల లక్ష్యంగా పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టామని పెద్దపల్లి విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బొంకూరి సుదర్శన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రధానంగా భద్రత పట్ల నిర్లక్ష్యం, అవగాహన లోపం వలన, విద్యుత్ వినియోగదారుల గృహాలలో నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల , నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వలన, రైతులు స్విచ్ బోర్డు /మోటార్ స్టార్టర్ ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించక పోవడం వలన విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని అన్నారు.

ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ఉద్యోగులు భద్రత పట్ల అత్యంత జాగ్రత్త గా వ్యవహరించాలని, ఎప్పటికప్పుడు సూచనలు జారీ చేస్తూ వారికి భద్రత పరికరాలు అందజేస్తున్నామని అన్నారు. విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి, క్షేత్ర స్థాయిలో పనిచేసే ఉద్యోగులందరూ తగిన జాగ్రత్తలు పాటించాలని, సెక్షన్ ఇంఛార్జి ప్రతిరోజూ 15 నిమిషాలు పనికి ముందు భద్రతా చర్యల గురించి సిబ్బందితో చర్చించాలని అన్నారు.

మెయింటెనెన్స్/అవుట్ వర్క్ జరుగుతున్న చోట సెక్షన్ ఆఫీసర్/ఏడీఈ ఆకస్మిక తనిఖీ చేయాలని, భద్రతా ప్రక్రియలో ఏదైనా ఉల్లంఘన ఉన్నట్లు గుర్తించినట్లయితే చర్యలను తీసుకోవాలని, డివిజనల్ ఇంజనీర్/టెక్నికల్/సర్కిల్ ఆఫీస్ నోడల్ సేఫ్టీ ఆఫీసర్, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సిబ్బంది భద్రతా నిబంధనలకు లోబడి పనిచేస్తున్నారా లేదా అని ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని అన్నారు.

విద్యుత్ ప్రమాదాలపై భద్రతా జాగ్రత్తలను ప్రజలకు అవగాహన పెంపొందించడానికి మున్సిపాలిటీ/కార్పొరేషన్ కార్యాలయాలు, బస్టాండ్, రైల్వే స్టేషన్లు, బహిరంగ ప్రదేశాలు, సినిమా థియేటర్లు, క్రాస్ రోడ్ జంక్షన్లు, పాఠశాలలు, కళాశాలలు, మొదలైన ప్రదేశాల్లో విద్యుత్ భద్రత అవగాహన సదస్సులు, నివారణ సూచనలు, జాగ్రత్తలు తెలియజేసే విధంగా ఏర్పాట్లు చేయాలనీ అన్నారు.

టీజీ ఎన్పీడీసీఎల్ లో తాజా ప్రమాణాల భద్రతా విధానాలతో ఉద్యోగులకు తగు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ, సిబ్బందికి అన్ని రకాల భద్రత పరికరాలు అనగా హెల్మెట్, గ్లోవ్స్, పోర్టబుల్ ఎర్తింగ్ షార్ట్ సర్క్యూట్ కిట్లు, సేఫ్టీ షూస్, ఇన్సులేటెడ్ టూల్స్, వోల్టేజ్ డిటెక్టర్ మొదలైనవి అందచేస్తూ, వారికీ నియమిత కాల వ్యవధిలో సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి ఫీల్డ్ సిబ్బంది నుండి సీనియర్ అధికారుల వరకు ఉద్యోగులందరి నుండి సమిష్టి కృషి అవసరమని, సమర్థవంతంగా ప్రమాదాలు తగ్గించడానికి అన్ని అంశాలలో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా ముఖ్యమని , నిరంతర శిక్షణ, భద్రతా పద్ధతులను బలోపేతం చేయడం వలన సంస్థలోభద్రతా ప్రమాణాలను పెంచగలిగే స్థాయిని తీసురావాలని ఆకాంక్షించారు.

విద్యుత్ ప్రమాదాలు తగ్గించడానికి క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్కరు విధిగా భద్రతా పరమైన చర్యలు తీసుకోవాలని, జీరో విద్యుత్ ప్రమాదాల లక్ష్యంగా పనిచేయాలని బొంకూరి సుదర్శన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కటుకం గణేష్ కు అవార్డు ప్రదానోత్సవం



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

జూన్ 14 ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంతోపాటు ఎనలేని సేవలు చేసిన రక్తదాతలకు అవార్డు సర్టిఫికెట్ ప్రదానోత్సవం చేశారు.ఈ సందర్భంగా కోరుట్లకు చెందిన సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కటుకం గణేష్ ను ఘనంగా అభినందిస్తూ అవార్డు సర్టిఫికేట్ అందజేశారు.ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో రక్తదాతలతోపాటు యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేస్తూ ప్రజలకు అత్యవసర సమయాల్లో ప్రాణదాతలుగా నిలుస్తున్నారని, దానితోపాటు ఈ యొక్క దాతలు మరికొంతమంది యువతని రక్తదానంపై అవగాహన కల్పిస్తూ రక్తదానం చేసేలా ఎంతగానో కృషి చేస్తున్నారని, వారి సేవలు వెలకట్టలేమని వారు అభినందించారు. అలాగే రక్తదానం మహాదానం అంటూ అమ్మ జన్మనిస్తే రక్తదాత పునర్జన్మని ఇస్తాడు అని కొనియాడారు.

ఈ కార్యక్రమం ద్వారా అవార్డు సర్టిఫికెట్లు పొందిన రక్తదాతలు జగిత్యాల జిల్లాలో ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించి రక్తదాతాలను ప్రోత్సహిస్తూ వారిని గుర్తించి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మాకు తగిన గౌరవం ఇచ్చినందుకు జగిత్యాల జిల్లా రక్తదాతలు అందరి తరఫున ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆరోజు రాజకుమార్, కతురోజ్ శ్రీనివాస్, మంచాల కృష్ణ, కొమురవెల్లి వేణుగోపాల్, వెంకటేశ్వరరావు, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సమిరుద్దీన్, టీవీ సూర్యం, ఏవిఎల్ఎన్ చారి, డాక్టర్ ప్రవీణ్, రామకృష్ణ, నరేష్, డాక్టర్ త్రిశ్నా తదితరులు పాల్గొన్నారు

## రైతులకు నాణ్యమైన విత్తనాలు ప్రభుత్వమే అందించాలి



**అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు ఎస్కే ఉమర్**

ప్రజా గొంతుక జూన్ 14 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

ములకలపల్లి మండలంలో అఖిల భారత రైతు కూలీ సంఘ ములకలపల్లి మండల కమిటీ సమావేశం చవల్ల ఆదినారాయణ అధ్యక్షతన ములకలపల్లి మండలంలో నరసింగపురం గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు ఎస్కే ఉమార్ పాల్గొని మాట్లాడుతూ.వానాకాలంలో వ్యవసాయ సీజన్ ప్రారంభమయింది రైతులకు ప్రభుత్వం విత్తనాలు ఎరువులు పురుగుమందులు నాణ్యమైనవి,ఉచితంగా సప్లై చేయాలని,అలాగే కల్తీ విత్తనాలు,కల్తీ పురుగు మందులు,కల్తీ ఎరువులను అరికట్టాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రధానంగా ఈ ములకలపల్లి మండల ప్రాంతంలో పత్తి,వరి,మిర్చి పంటలను రైతులు పండిస్తారని ప్రభుత్వం కల్తీ విత్తనాలను అరికట్టాలని మంచి విత్తనాలను రైతులకు సొసైటీల ద్వారా,ప్రభుత్వ కార్యాలయాల ద్వారా విత్తనాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని పాత రుణాలను మాపి చేసి రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని రైతులకు బీమా సౌకర్యం కల్పించాలని క్వింటా కు 500 రూయిలు బోనస్,వెంటనె రైతులకు ఇవ్వాలని ప్రభుత్వాని కోరారు.ఈ కార్యక్రమం లో అఖిలభారత రైతు కూలి సంఘం,జిల్లాసహాయకార్యదర్శి కుంజా క్రిష్ణ,రైతు కూలి సంఘం నాయకులు ఆదినారాయాణ,కొండపునేని సత్యానారాయణ,వంక సురేష్,దుబ్బవెంకటేశ్వర్లు ముదిగొండ మల్లన్న,బతుల నాగరాజు,మడివి చంద్రన్న తదితరులు పాల్గొనారు.

## 15 రోజుల్లో ప్రతిపాదించిన పనులు పూర్తిచేసి ప్రారంభానికి సన్నద్ధం చేయాలి...



**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

టాస్క్ భవనం ఆధునీకరణ పనులు వేగవంతం చేయాలని, 15 రోజుల్లో ప్రతిపాదించిన పనులు పూర్తిచేసి ప్రారంభానికి సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను సూచించారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణం లోని టాస్క్ భవనాన్ని ఆకస్మికంగా సందర్శించి టాస్క్ భవనం ఆధునీకరణ పనులను తనిఖీ చేశారు. పెద్దపల్లి టాస్క్ భవన ఆధునీకరణ పనులను ఆసాంతం పరిశీలించిన కలెక్టర్, పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జూలై 15 నుంచి టాస్క్ భవనంలో మొదటి బ్యాచ్ శిక్షణ తరగతులు ప్రారంభం అయ్యేలా జూన్ 30 లోగా పనులు పూర్తి చేయాలనీ తెలిపారు. కార్పొరేట్ లుక్ వచ్చే విధంగా టాస్క్ భవనం ఆధునీకరణ ఉండాలని, టాస్క్ భవనంలో వినియోగించే విద్యుత్ లైట్లు మోడ్రన్ లుక్ తో ఉండే విధంగా చూసుకోవాలని, మంచి స్టాండెర్డ్ కంపెనీ లైట్లు వినియోగించాలని కలెక్టర్ సూచించారు. టాస్క్ భవనంలో విద్యార్థుల కోసం మోడర్న్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఉమ్మడి కరీంనగర్ జిల్లా టాస్క్ మేనేజర్ గంగా ప్రసాద్, పి.ఆర్. – డి.ఈ. శంకరయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



-మండల కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణ

ప్రజాగొంతుక న్యూస్ జూన్ 14, ఘట్కేసర్.

మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ఎంపీపీల ఫొరం అధ్యక్షుడు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన రేపు అనగా 15 తారీకు శనివారం రోజున ఉదయం 11 గంటలకు టీంలీజ్, వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ సంస్థ వారి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న సందర్భంగా మండలంలోని యువతీ, యువకులు శనివారం రోజున దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము అని తెలిపారు.ఉద్యోగ అవకాశాల వివరాల ప్రకారం...ఉద్యోగ అవకాశాలు 250,- విద్యార్హత 10 పదవ తరగతి ఆపైన చదువులు,- శాలరీ 12 వేల నుంచి 30 వేల వరకు ఉంటుందని తెలిపారు.

# వీలైనంత త్వరగా బస్సును ప్రారంభించాలి..

- కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస మూర్తి గుడ్ల

ప్రజా గుంతక ఉమ్మడి కరీంనగర్ జిల్లా : ఆసిఫాబాద్, కరీంనగర్ బస్సు సర్వీసును ప్రారంభించండి గుగ్గూస్ మహావికాస్ అగాడి డిమాండ్ గురువారం చంద్రాపూర్ డివిజనల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ పురుషోత్తం వివాయే, చంద్రాపూర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ తాలూకా ఉపాధ్యక్షుడు శ్రీనివాస మూర్తి గుడ్ల మరియు శివసేన శ్రీ ఉద్ధవ్ ఠాక్రే ఘాట్. శరత్ పవర్ రాష్ట్రవాది కాంగ్రెస్ ఘట్. మరియు ఆమ్ ఆద్మీ పార్టీ గుగ్గూస్ నగరంలో అన్ని మతాల సమభావ సమాజం, మతాల పౌరులు నివసిస్తున్నారు మరియు తెలుగు సమాజం ఈ ప్రదేశంలో వేలాది మంది ఉన్నారు, ఆ నగర ప్రజలు వచ్చి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారు

అలాగే గుగ్గూస్ నగరంలోని అన్ని వర్గాల విద్యార్థులు తమ చదువుల కోసం తెలంగాణ రాష్ట్రానికి వెళ్లడంతోపాటు గుగ్గూస్ నుంచి తెలంగాణ రాష్ట్రానికి రావడానికి,



వెళ్లేందుకు రోజూ బస్సులు నడపాలన్నారు. చంద్రాపూర్ డివిజనల్ రవాణా అధికారి పురుషోత్తంకు వాంగ్మూలం ఇచ్చారు ఈ సందర్భంగా ఆ ప్రాంతానికి చెందిన రోషన్ పచారే, చేతన్ (బంటీ) ఘోర్పడే, గణేష్ షెండే, అమిత్ బోర్కర్, దిలీప్ పిట్టల్వార్, ఆనంద్ రామిల్ల, శేఖర్ తంగ్లపెల్లి, సూరజ్ కన్నూర్, షాజద్ షేక్, విజయ్ మాట్ల,గుగ్గూస్ జనతా జనార్దన్‌లకు ప్రకటన అందజేశారు వీలైనంత త్వరగా బస్సును ప్రారంభించాలని లేనిపక్షంలో తీవ్ర ఆందోళన చేపడతామన్నారు.

### సేవతో కూడిన ఉద్యోగం చేయడం అదృష్టం, మహిళా భివృద్ధి ,

# శిశు సంక్షేమ శాఖ ఉద్యోగులతో సమీక్షలో జిల్లా అదనపు కలెక్టర్ [స్థానిక సంస్థలు] డా.పి. శ్రీ జ.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.




ములుగు జూన్ 14: జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం లోని, ఆడిటోరియం లో జిల్లా సంక్షేమాధికారిణి స్వర్ణలత లెనినా అధ్యక్షతన, మహిళా భివృద్ధి , శిశు సంక్షేమ శాఖ పరిధిలోని అన్ని విభాగాలతో సమీక్షా సమావేశం నిర్వ హించడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ ముఖ్య అతిథిగా హాజర య్యారు.

ఈ కార్యక్రమం లో ముందుగా ఐసిడిఎస్, జిల్లా బాలల పరిరక్షణ విభాగము, చైల్డ్ హెల్ప్ లైన్ , సఖి, సిబ్బంది క్షేత్ర స్థాయిలో, తమ జాబ్ చార్ట్ ప్రకారం నిర్వహిస్తున్న కార్య క్రమాలను గురించి వివ రించారు.

అనంతరం జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనినా మాట్లాడుతూ, మహిళా భివృద్ధి , శిశు సంక్షేమ శాఖ పరిధిలో నిర్వహిస్తున్న, క్షేత్ర స్థాయి కార్యక్రమాలను గురించి వివరించారు.

అనంతరం జిల్లాలో బాలల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో, పరిష్కరించిన వివిధ కేసులు, పిల్లలకి అందించిన సేవలు వివరాలను సి డబ్ల్యు సి చైర్ పర్సన్ వసుధ వివరించడం జరిగింది.

అనంతరం జిల్లాలోని 4 ఐసిడిఎస్ ప్రాజెక్టుల, సిడిపిఓ లు, ఆయా ప్రాజెక్టుల స్థాయిలో చేస్తున్న కార్యక్రమాలపై వివ రించారు.

ఆ తదుపరి డి సి పి ఓ,ఓంకార్ డిసిపియు %ంద% సి.హెచ్.ఎల్, కార్యక్రమాల గురించి వివ రించారు. సఖి సి ఎ, డి హెచ్ ఈ డబ్ల్యు, జిల్లా స్థాయి భాధ్యులు వారి కార్యక్రమాలను వివరించారు.

అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రాజెక్ట్ ల స్థాయిలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలను గురించి సిడిపిఓ లను అడిగి తెలుసు కున్నారు.

అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో గర్భిణీ స్త్రీలు, బాలింతల పరంగా రక్తహీనత, తక్కువ బరువు, మాతృ మరణాల వంటి వివిధ అంశాల విషయంలో,తల్లుల పరంగా సమస్యలు తగ్గుముఖం పడుతున్నాయి కానీ, పిల్లల పరంగా పిల్లలలో లోప పోషణ (ఎస్ఏఎం%ంద% ఎం ఏ ఎం) ను తగ్గించడం సవాల్ తో కూడుకున్న వ్యవహారం, కావున క్షేత్ర స్థాయి లో రెట్టించిన ఉత్సాహం తో పనిచేసి శిశు మరణాల రేటు పెరగకుండా కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. లబ్ధిదారులకు ఇస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు మాత్రమే వినియోగించేలా అంగన్వాడీ టీచర్లు అవగాహన కల్పించాలని అన్నారు.

మహిళాభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ, వైద్య శాఖ లు సమన్వ యంతో పని చేస్తేనే,లక్ష్యాలను ఖచ్చితత్వం తో చేరుకోగలము.

అనంతరం జిల్లాలో బాలల పరిరక్షణ విషయం లో క్షేత్ర స్థాయిలో సేవలు అందిస్తున్న డి సి పి యు%ంద% సిహెచ్ఎల్, విభాగాలతో మాట్లాడి, వారు అందిస్తున్న సేవలను అభి నందించారు. అనంతరం జిల్లాలో బాల కార్మికులు, బాల్య వివాహాలు, పిల్లలపై లైంగిక వేధింపుల నిర్మూలనకు, సురక్షిత మరియు అసురక్షిత స్పర్శ లపై వినూత్నమైన రీతిలో అవగాహన కార్య క్రమాలు చేపట్టాలని సూచించారు. వివిధ రాష్ట్రాల నుండి వస్తున్న బాల కార్మికుల నిరోధానికి ఆయా రాష్ట్రాల అధికార యంత్రాంగంతో చర్చించి కట్టడి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.

అనంతరం డి హెచ్ ఈ డబ్ల్యు, ద్వారా జిల్లాలో మారుమూల ప్రాంతాల్లోని మహిళలు ఆర్థిక అక్షరాస్యత సాధించేలా కృషి చేయాలని సూచించారు. అలాగే సఖి ఆధ్వర్యంలో వివిధ రకాలుగా హింసకు గురవు తున్న భాధిత మహిళలకు, అండగా వారికి ఆలంబన, ఓదార్పు కలిగేలా అంకిత భావంతో వారికి సత్వరమైన సేవలు నిరంతరాయంగా అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు.